
లోక సేవకుల కోసము మార్గం నిర్దేశము



నిత్యము ఒకసారి చదవండి.

పరమ పూజ్య గురుదేవుల ద్వారా అనేక సమయాలలో ఇవ్వబడిన నిర్దేశము ఏమిటంటే కార్యకర్తలు, సమయదాన కార్యకర్తలు మరియు సమర్పితులైన శిష్యుల జీవనశైలి, ఆలోచనా విధానము ఎలా వుండవలెను, అనేది తెలుపుటయేగురువుగారి ముఖ్య వుద్దేశ్యము.

ఇక్కడ మనస్సు లోని భావములను మా మూడు వేళ్ళు కలిసి రాస్తున్నాయి. కాని ఏ పథకమైతే తయారు అగుచున్నదో, క్రియారూపము దాల్చుట జరుగుచున్నదో దానిని కలము, కాగితము లేక వ్రేళ్ళు మాత్రమే పూర్తి చేస్తాయని ఎవరూ భావించకూడదు. నిష్ఠకలిగిన కార్యకర్తలందరూ కలిసి ఈ పనులను నిర్వర్తించే బాధ్యత తీసుకొనవలెను.

ఈ విశాలమైన యోజనకు భగవంతుడే ప్రేరణ కలిగించెను. ఏదో దివ్యశక్తి యెప్పడము, వ్రాయడము జరుగుచున్నది. వట్టిగా వ్రాయడమే కాదు, దీనిని పూర్తి చేయుటకు ప్రణాళిక కూడా తయారుచేయుట జరుగుచున్నది. ఈ యోజనను పూర్తి చేయుటకు ఎంతమంది ఎన్నిరకాలుగా శ్రమ, సమయము, సాధనాది ప్రతిభలను ఉపయోగించి దీనిలో భాగస్తులు కాగలరు. వ్రాసేవారి వ్రేళ్ళు వున్ననూ, లేకున్ననూ, కలమూ, కాగితమూ సమాప్తమై పోయినా కూడా ఆ కార్యక్రమము ఆగేది కాదు. ఎందుకంటే రక్తము యొక్క ప్రతికణము, మస్తిష్కము లోని ప్రతి అణువు ఆ యోజన వెనుక పని చేస్తున్నాయి. ఇంతేకాదు, దైవ శక్తి కూడా ఎల్లప్పుడు క్రియారూపముగా వుండును. ఈ శక్తి ని కళ్ళతో చూడలేము. అలాగే వేరే వారికి కూడా చూపించలేము.

యుగ పరివర్తన ఎంతపెద్దదో ఈ ప్రణాళిక కూడా అంతే పెద్దది. దీని గురించి ఎంతోమంది కార్యకర్తల సహకారము అవసరమున్నది. దాని యొక్క శ్రేయస్సు అదృష్టవశాత్తు ఎవరైనా పొందవచ్చును. ప్రస్తుత ప్రణాళికను చాలాసార్లు చదివిరి. ఈ దృష్టి తో ఎక్కువ ఎవరు సహకారము అందిస్తారో వారే అదృష్టవంతులు కాగలరు. ఎవరైతే మా శరీరపు అంగాలుగా, అవయవాలుగా వుంటారో వారికి మాత్రమే లభించును. మీ అందరి కలయిక వల్ల ఏర్పడు శక్తి పేరే వ్యక్తి.

" కార్యక్రమము ఎలా జరుగునో ? ఇంతటి పరికరాలు ఎక్కడినుండి వస్తాయి ? దీన్ని గురించిన ఆలోచన మీరు చేయన్కర లేదు. ఎవరైతే చేయమని చెప్పారో వారే పరికరాలను కూడా సమకూరుస్తారు. మీరైతే ' కష్టపడి శ్రమించుటలో, సమర్పణ చేసుకొనుటలో ఎవరికి వారే ముందుండాలనే విషయము మాత్రమే ఆలోచించాలి ' .

వస్తువులు, యోగ్యత, శిక్షణ మొదలగు వాటి దృష్టిలో హనుమంతుడు వీటిలో ఏ ఒక్క అర్హత లేని వాడు. అతని భూతకాలమంతయూ పారిపోయే తత్వమున్న సుగ్రీవుని దగ్గర సేవ తోనే సరిపోయింది. కాని ఎప్పుడైతే స్వచ్ఛమైన మనస్సుతోటి మరియు సంపూర్ణ సమర్పణ తోటి కలిసి పనిచేయడము మొదలుపెట్టాడో అప్పుడు లంకాదహనము, సముద్రమును దాటుట, పర్వతమును పెళ్ళగించుటలో రామ లక్ష్మణులను భుజములపై కూర్చోపెట్టుకుని తిరిగి నాడనే శ్రేయస్సు అతనికే లభించినది. హనుమంతుడు ఎంత శక్తివంతుడో, మీలో ప్రతి ఒక్కరు కూడా అంతటి గొప్పవారుగా వుండవలెనని మా ఆకాంక్ష, తమ కర్తవ్యములో ఎవరూ కూడా వెనుకంజ వేయకూడదు.

పని ఏమి చేయవలసి వస్తుంది ? ఈ నిర్దేశము ఎప్పటికప్పుడు అందుతూ వుంటుంది. పని మారుతూ కూడా వుంటుంది.. మీరు ఒక్కటే మాటను

గుర్తు పెట్టు కోవలెను. ముందు మీరు ఏ సమర్పణ భావము తో ఇంటి నుండి వచ్చారో (మాతో సంబంధము పెట్టుకున్నారో) దానిలో రోజు రోజుకి శ్రద్ధ పెరుగుతూ వుండవలెను. దానిలో ఏ మాత్రము లోపము రాకూడదు.

కార్యక్రమము యొక్క గొప్పతనమును అర్ధము చేసుకొనవలెను. లక్ష్యము వరకు చేరుకోలేకపోయినను కూడా వారు ఆ స్థానము వరకు తప్పకుండా చేరుకొనగలరు. ఎలాగంటే అద్భుతమైనదిగా, సాటిలేనిదిగా , అసాధారణమైనదిగా చెప్పవచ్చు. ఇందుగురించి పెద్ద పెద్ద వస్తువులు కావలెను. దీని భారము దివ్య సత్తా మీద వదిలేద్దాము. మీరైతే మీ శ్రమ, సమయము, స్వభావములో, మీ పనిలో ఎక్కడా కూడా ఏ లోపమూ రాకుండా చూసుకొనవలెను. విశ్రాంతి గురించి ఆలోచించ కూడదు. అహర్నిశలూ ఒకే విషయము మీ మనస్సులో వుండవలెను. మేము ఈ పనిలో సంపూర్ణ సమర్పణతో ఎంత సహకారము ఇవ్వగలము ? ఎంత ముందు వుండగలము ? ఎంత భారమును మోయగలము ? తమకు తాము అత్యధిక వినమ్రులుగా ఇతరులను పెద్దవారిగా భావించాలి. స్వయం సేవకులుగా మారుటలో గౌరమును పొందగలరు. ఇందులోనే మీ పెద్దరికము వున్నది.

తాము అలిసి పోవటము గురించి, తమకు కావలసిన సౌకర్యాల గురించి ఆలోచించగూడదు. ఎవరైతే పని చేసి వున్నారో వారు దాని గురించి అహంకారము పొందకూడదు. కాని మన ఆలోచన, మనస్సు మరియు శ్రమలను ఉపయోగించి ఎంత గొప్పగా ఆ పనిని నిర్వహించగలము ? ..... ఎంత వేగముగా ఆ పనిలో దూకగలము అనేదే మీకు అగ్ని పరీక్ష. ఇందులోనే మీకు గౌరవము మరియు మీ సమర్పణకు సార్ధకత కలదు. తమ సహచరులకు కూడా ఎప్పటికి శ్రద్ధ లేక ఓర్పు తగ్గకుండా చూడవలెను.

మిషన్ యొక్క పని ఇప్పటికంటే కూడా రాబోయే రోజులలో చాలా ఎక్కువ పెరుగుతుందని గుర్తు పెట్టుకోండి. మీ యొక్క స్ఫూర్తి ఎప్పటికి ఉన్నతమైన ఆశయాలతో వుండినచో మీ అంతరాత్మ లెక్కలో మీరు కృతార్ధులమైనామని భావించవలెను. ప్రేరణ కలిగించు శక్తి మిమ్మల్ని ఎంత శక్తివంతముగా చేస్తుందంటే మీరే మరో హనుమంతుడు కాగలరు.

చెప్పే సారాంశమేమంటే ప్రతి కార్యకర్త ఈ విధముగా ఆలోచించవలెను. " మన సమర్ధత ననుసరించి సమర్పణ భావముతో పనిచేస్తున్నామా, లేక ఎక్కడైనా లోపము జరుగుచున్నదా ? మనము నిర్వహిస్తున్న కార్యకలాపములలో సోమరితనము, నిర్లక్ష్యము వలన పనులకు ఆటంకము కలుగుట లేదు కదా. నియమాలకు ఎక్కడా వ్యతిరేకముగా నా ప్రవర్తన లేదుకదా. నేను నిర్వహించే పనులను వేరేవారి పనుల కంటే ఎక్కువగా ఊహించుకుని అహంకారము కలుగుట లేదు కదా. .... ఈ విషయాలన్ని ప్రతిరోజు, ప్రతి కార్యకర్త తమ అంతరాత్మను ప్రశ్నించుకుంటూ వుండవలెను.

ఈ విరాట్ ప్రణాళిక కచ్చితముగా పూర్తి అగును. ఈ అగ్ని పరీక్షలో మీ శరీరము, మనస్సు మరియు వ్యవహారముఎక్కడ గందరగోళము చెంద కూడదు. ఉన్నతమైన పనులు ఉన్నత మైన వ్యక్తిత్వము కలవారే నిర్వహించగలరు. ఎవరూ ఎంత ఎత్తుగా ఉన్ననూ పెద్దవారు కాలేరు. శ్రమ, మనోయోగము, త్యాగము మరియు అహంకారము లేనితనము మాత్రమే ఎవరినైననూ పెద్దవారిని చేస్తాయి. మరో కార్యక్రమము చాలా ఉన్నతమైనది. మీ యొక్క ఉన్నతమైన వ్యక్తిత్వము దేనిలోనూ తక్కువ కాకూడదు. మీ మీద ఆశ, కోరిక మరియు విశ్వాసము మీ మీద పెట్టుకుని ముందడుగు వేస్తున్నాము. మీలో నుండి ఎవరైనా ఈ విషమ పరిస్థితులకు భయపడి వెనుకకు తగ్గినచో వారు దీనిగురించి భవిష్యత్తులో చాలా పశ్చాత్తాపపడవలసి వస్తుంది.

శ్రీ రామ శర్మ ఆచార్య

లోక సేవికుల దృష్టివిధానము ఎలా ఉండాలంటే

ఎవరైనా వ్యక్తి యొక్క వ్యక్తిత్వ నిర్మాణము మరియు జీవనము యొక్క మార్గము నిర్ధారించు పని క్షణకాలములో పూర్తి కాదు. స్వయముగా తమ నిర్మాణము కూడా ఎల్లప్పుడూ ప్రయాసలలో ఎన్నోసార్లు క్రిందకు జారిపోవుట మరియు దార్లు తప్పుట తరువాతనే జరిగింది. అయితే తమ సమీపమున నున్న వారినుండి తొందరపాటును ఎలా ఆశించగలము. ముఖ్యంగా ఆ స్థితిలో ఎప్పుడైతే లోకసేవికులకు తమ తత్పరత, వేదన ఆదర్శాల వైపు ఉన్నదో అప్పుడు మాత్రమే వేరేవారిని కూడా ఈ విధముగా తయారుచేయవచ్చు. ఇందుకోసము క్రమబద్ధముగా శిక్షణ, ధైర్య పూర్వకముగా ప్రయాస అవశ్యకమైనది.

ఈ ఆదర్శాల వైపు దృఢముగా వుండు నిష్టని చూసి కుటుంబము లోని ఇతర సభ్యులు కూడా ఈ ఆదర్శాల వైపు మొగ్గు చూపెదరు. లోక సేవికుల ద్వారా తమ ఆదర్శాల విలువతో వారికి ప్రేరణను కలిగించే కార్యక్రమము ప్రభావ వంతముగా సంపన్నము కాదు. ఎలాగైతే లోకసేవికుడైన తండ్రి " మేము నూలు బట్టలు లేదా ఖాదీ బట్టలు మాత్రమే ధరిస్తాము" అని వ్రతమును చేపట్టి కొనసాగిస్తూ వుంటారు. స్వయముగా వారు కొనుగోలు చేయరు. కాని తమ కుమారుడు, స్నేహముతో, శ్రద్ధతో లోక సేవ చేయు తండ్రికి టెరికాటన్, పాలిస్టర్ బట్టలు తెచ్చినట్లైతే ఆ స్థితి ఆ తండ్రికి అసమంజసముగా వుండును. ఆయినప్పటికీ కూడా తన వ్యక్తిత్వము, దృష్టికోణము తమ కుటుంబములోని వారి యెదుట స్పష్టము అవలేదు. సొంత పరివారము నిరాడంబర జీవనమే వ్యక్తికి అసలైన "లీవి" అని అర్థము అయ్యేలా చేసి వ్యక్తిత్వము యొక్క స్వచ్ఛత కోసము గౌరవమైన అనుభవమును పొందుటకు ప్రేరణ ఇవ్వవలెను. స్వయముగా తమ వ్యక్తిత్వము కూడా అదే స్థాయిలో వుండవలెను. అలా వుండినచో కుటుంబ సభ్యులలో అసమంజస స్థితి ఏర్పడకుండా వుంటుంది. ఎందుకంటే కుటుంబములోని వ్యక్తులందరూ కూడా లోక సేవకుల యొక్క గౌరవ ప్రదమైన వ్యక్తిత్వమును మరియు ఆలోచనా విధానాల శ్రేష్టత్వమును అర్థము చేసుకుని స్వీకరించగలరు. అలాగే వీరు కూడా ఆదర్శాలను అర్థము చేసుకుని ఈ వ్రతాన్ని అచరించే నిష్టను వికసింప చేసుకుంటారు.

తాము స్వీకరించిన ఈ సంకల్పాల కోసము దృఢముగా వుండు నిష్టను కచ్చితముగా వ్యక్తీకరించినచో సభ్యులు ఈ సంకల్పాలను స్వీకరించలేక పోవచ్చును. కాని దానిలోని శ్రేష్టత్వమును అర్థము చేసుకొనగలరు. కుటుంబ సభ్యులకు ఇతరులకు తెలియపరుచుటకు, పరిస్థితులను అనుసరించి ఈ ప్రకారముగా ఎన్నో పద్ధతులను రూపొందించ వచ్చును.

కుటుంబము లోని సభ్యులందరిలో శ్రేష్టతను మరియు సద్గుణాలను అభివృద్ధి పరుచుటతో పాటు లోక సేవికులకు కుటుంబ బాధ్యతలు ఎక్కువగా వుండకూడదు. పూర్వకాలములో ఎవరైతే లోకసేవ చేసే సంకల్పము తీసుకుంటారో వారు విద్యాధ్యయనము అయిన వెంటనే కుటుంబ బాధ్యతల నుండి తప్పుకునేవారు. దీని అర్థము లోక సేవ చేసేవారు ఇంటిని, పిల్లలను విడిచి సన్యసిస్తారని కాదు. లోకసేవా క్షేత్రములలో ప్రవేశించడము కోసము వారు తమ బాధ్యతలను పూర్తి చేసుకుంటారు. లేదా తమ కుటుంబ సభ్యుల పట్ల తక్కువలో తక్కువ బాధ్యత కలిగి వుండేలా చేసుకుంటారు. ఉదాహరణకు పిల్లలు పెద్దవారైనచో ఇంటి బాధ్యతలను వారికి అప్పచెప్పి తల్లీ, తండ్రులు వానప్రస్థాశ్రమము స్వీకరించి లోక సేవికులుగా మారిపోతారు. అలా కాకపోతే తమ సమయము, శ్రమ తక్కువగా వుపయోగించుటకు గాను తమ బాధ్యతలను తగ్గించుకుంటారు.

ఇప్పటి పరిస్థితులలో యువకులైన లోకసేవికులు తమ సంతానాన్ని అధికము చేయకూడదు. లోకసేవా క్షేత్రములో సంతానమును ఉత్పత్తి చేయడము నుండి తమను తాము రక్షించుకొనుటయే మంచిది. మమత, వాత్సల్య భావనల కోసమైతే సంతానము అవసరమనిపిస్తుంది. మమత మరియు వాత్సల్యము పంచుటకు సమాజములో అనాధ పిల్లలు చాలా మంది వున్నారు. ఇక్కడ పిల్లలు తమవారే అవ్వాలని లేదు. ఎవరైతే వివాహ అవసరము లేదనుకుంటారో వారు అలాగే వుండి పోవచ్చును. మరియు ఎవరైతే వివాహము చేసుకొనదలుచుకుంటే వారు సంతానమును అభివృద్ధి చేయుటను అవసరముగా భావించకూడదు. కుటుంబ సభ్యుల సంఖ్య తక్కువగా వున్నచో లోకసేవ కోసము సమయము అధికముగా మిగులుటను మరియు తమ ప్రతిభ మరియు యోగ్యతల యొక్క లాభము ఎక్కువగా సమాజమునకు వుపయోగించ వచ్చును. జపాన్ యొక్క గాంధి అయిన "కాగావా" కూడా వివాహితులు. సంతానాన్ని ఉత్పత్తి చేయకుండా వుంటే వారిలాగే మొత్తము సమాజము యొక్క బాధ్యతను స్వీకరించగలరు.

సేవా క్షేత్రములు అనేకములు కలవు. వాటి అన్నిటిలో పాల్గొనుట అసంభవము. ప్రజల అంతఃకరణలో సేవ చేయాలనే కోరిక అయితే వుంటుంది. అలాగే సేవ చేయుటలో యోగ్యత వుండి కూడా వెనక్కు వెళ్ళిపోతారు. వారు ఏమి ఆలోచిస్తారంటే "సమస్య ఇంత భయంకరముగా వున్నదంటే వేల మంది జనులు వరద యొక్క తాకిడిలో కొట్టుకు వస్తున్నారు.మేమేమి చేయగలము" అని సేవా కార్యక్రమము మొదలు పెట్టకముందే దాని పరిణామము మీద దృష్టిని నిలుపుతారు. అదే వేరే వారు ఏదైనా సర్వసామాన్యమైన సమాధానము గురించి ఇంటి నుండి బయలు దేరారో వారందరూ అలాగే ఆలోచిస్తే సమాజములో సేవా పరమైన కార్యక్రమాలు జరుగనే జరుగవు. పరిణామము ఏమవుతుంది. ఇక్కడ ఏమి ఆలోచించకుండానే తమ సామర్ధ్యము, తమ పరిస్థితుల కనుకూలముగా ప్రయత్నము ప్రారంభించుట సేవ చేసే వారి ప్రధమ కర్తవ్యము. సముద్రము మీద వారధి కట్టుటకు భల్లూకము, వానరుల కంటే తానెక్కువ సహకారము చేయలేదని ఉడతకు ముందే తెలుసు. ఐనా కూడా ఉడత సముద్రములో మునిగి వచ్చి ఇసుకలో అటు ఇటు దొర్లి తమ శరీరమునకు అంటుకున్న ఇసుకను వంతెన మీద చిలకరించుతూ మళ్ళీ మళ్ళీ అదే పని చేయు చుండెను. జరుగు తున్న అంత పెద్ద కార్యక్రమములో ఉడుత చేసే పని చాలా తక్కువ. కాని భగవంతుని పని చేసే వారి అందరిలో ఆ ఉడుతకు ప్రధమ స్థానము లభించినది.

వ్యావహారిక దృష్టి నుండి కూడా ఒంటరిగా చేసే సహాయము నిష్ఫలము కానే కాదు. భల్లూకమునకు, కోతులకు ముందే తెలుసు లంకా విజయములో తమ శక్తి ఎంత మాత్రము చాలదని. కాని లంకా విజయమునకు సూత్రధారులు వారే అయిరి. చేతిలో ఆయుధములు లేవు. మరియు కావలసినంత శక్తి కూడా లేదు. అయినా అన్నీ కలిసి బలవంతమైన ప్రత్యర్ధులను పరాజితులను చేసిరి. ఉదాహరణకు కృష్ణుని నివాసమైన "వ్రజమును" ఇంద్రుడు కోపముతో తుఫానులో ముంచి వేయుటకు ప్రయత్నించగా సఫలత పొందే సమయములో కృష్ణుడు గోపబాలకుల సమక్షములో గోవర్ధన పర్వతమును పైకి యెత్తి పట్టుకునే పధకమును వారి ముందుంచెను. గోప బాలకుల యొక్క శక్తి యెక్కడ ? గోవర్ధన పర్వతమును పైకి ఎత్తుట ఎక్కడ ? ఇంత పెద్ద కార్యక్రమము ముందు అందరూ తమకు తాము అసమర్ధులుగా ఎంచుకొనకుండా గోవర్ధన పర్వతమును ఎత్తు పనిలో సాహసమును చేసిరి. లోకసేవి కూడా అలాగే ఉత్సాహముతో ఆ మార్గము నందు పయనించుటకు ఆలోచించవలెను.

సేవా కార్యములో ప్రత్యక్షముగా చూస్తే ఎక్కువగా నష్టమే కనిపించును. కాని అలా కాదు. వ్యవసాయ రంగము గురించి ఏమి తెలియని వ్యక్తి పొలములో విత్తనములు చల్లే విధానము చూసి రైతు విత్తనములను వట్టిగానే పారవేస్తున్నాడని పిస్తుంది. దాని పరిణామము మనందరకు తెలిసినదే కదా. సమాజమును సరిచేసే నిమిత్తము సేవ చేసేటప్పుడు ఆత్మ సంతోషము మరియు ఆనందము లభించును. ఆ అనుభూతి అంతరంగమునకు మాత్రమే తెలియును. కాని ఎవరి దృష్టి అయితే బాహ్య పరిణామాలతో కేంద్రీకృతమగునో వారు మాత్రమే సేవా మార్గమును నష్టముల పూబిగా భావిస్తారు.

సమాజములో ఇదే పరిస్థితి ఎప్పటికి నెలకొని వుండును. ప్రజలు సాధారణముగా ప్రతి వస్తువును బేరము ఆడతారు. ఇందుకే సేవా సాధనల యొక్క అసాధారణ లాభాలను అర్ధము చేసుకోరు. ఇందువల్లనే ముందుకు వచ్చుటకు, సహకారము అందించుటకు సంకోచిస్తూ వుంటారు. ఎప్పుడైతే సాహసవంతమైన లోకసేవికులు లోక సేవా క్షేత్రములో అడుగు పెట్టడము ప్రారంభిస్తే ఒక్కరే సేవామార్గములో ఆనందముగా ముందుకు వెళ్ళును. దీన్ని చూస్తే ప్రజల భ్రమ దూరమగును. సేవా సాధనల యొక్క లాభము అందరికి కనబడును. లోకసేవికులకు గౌరవము, సహకారములు పుష్కలముగా లభించును.

కాని లోక సేవికుని యొక్క ఆలోచనా విధానము స్పష్ట ముగా మరియు దృఢముగా ఉండనిచో అతను మధ్యలో వచ్చే సమస్యలతో విసిగిపోయి కలతచెందును. దీనితో ఏమనిపిస్తుందంటే " నేను చేసే సేవ యొక్క లాభము మొత్తము సమాజమునకు లభించుచున్నది. ఐనా కూడా సమాజము నాకు సహకారము అందించుట లేదు. ఇంక మేమెందుకు ఇలా కష్టపడాలి " అని భావించును. ఈ భావము కనక లోకసేవికునికి కలిగినదంటే అతని సేవా భావనలు కోల్పోయాడని అర్ధము.

ఇలాంటి ఆలోచన ఎప్పుడు వస్తుందంటే సేవాకార్యాన్ని కర్తవ్యంగా భావించకుండా ఎవరికో ఉపకారము చేస్తున్నట్లుగా భావించును. ఇలా చేసిన యెడల లోకసేవికుని అంతరంగములో అహంకారము కలుగును. ఈ భావము కలిగినదంటే నిశ్చయముగా పతనము చెందును. అలాగే లోక సేవికుడు సేవ అంటే పవిత్ర భావము కలిగి వుండవలెను. సేవా కార్యక్రమాన్ని పూర్తి చేయుటకు సామాజిక ఋణము నుండి ముక్తి పొందుటకు, భగవంతుని ప్రేమను పొందుటకు ఒక అమూల్య మైన అవకాశముగా భావించును. దానిని పోగొట్టుకొనుటకు ఇష్టపడరు. దానినే సౌభాగ్యముగా భావించి దానిని సాధించుటకు ప్రయత్నించును. ఎవరైనా తన మార్గములో వస్తున్నారా లేదా అని కూడా చూచుటకు కూడా ఇష్టపడరు. ఎవరైనా తనవెంట వచ్చినచో ఆనందముగా వారి సహకారముతో కార్యక్రమాన్ని మరింత సఫలవంతము చేయును. ఒక వేళ సహకారము అందించే వారు లేకపోయినను అతని మనో బలము ఏమాత్రము తగ్గదు. ఒక వేళ సహకారము అందించు వారు వచ్చినప్పుడు వారు " మా పుణ్యములో భాగము పంచుకొనుటకు వీళ్ళు ఎందుకు వచ్చారా" అని ఆలోచించరు.అతని దృష్టిలో సేవా కార్యాన్ని ఎక్కువలో ఎక్కువ ఎలా చేయవచ్చు అనే ఉంటుంది. ఇందుకోసము అతని భావ పరంపరలో, అతనిని కలిసి మాట్లాడే వారి సంతోషములో కొంచెము కూడా నష్టము కలుగదు.

అలాగే సేవా క్షేత్రములో ప్రవేశించు ప్రతి వ్యక్తీ యొక్క పద్ధతి స్వచ్ఛము మరియు తీవ్రతమముగా వుండ వలెను. అప్పుడే వారు సరైన పద్ధతిలో వారి శక్తిని ఆ కార్యక్రమములో ఉపయోగించగలరు. ఆత్మాభివృద్ధి మరియు సమాజ అభివృద్ధి రెండు కలసి లభించును.

సేవా ధర్మ మార్గములో కలుగు సమస్యలు మరియు దారి తప్పుట

సేవ యొక్క శ్రేష్టత మరియు ఆత్మాభి వృద్ధి కోసము సేవ ఎంత అవసరమో అర్థము చేసుకున్న వారు ఆ వుత్సాహముతో సేవా మార్గములో లగ్నమవుతారు. కాని ఆ మార్గములో ఎక్కువ సమయము నడవలేరు. దీనికి కారణము ఏమంటే లోకసేవ పట్ల కావలసినంత శ్రద్ధ, నిష్ట వారిలో జాగృతమవ్వలేదు. కొంతమంది అయితే సేవలో లీనమగుతారు. కాని కష్టములు వచ్చినచో దానిని చూసి ఒక ముళ్ళకంప గా భావించి వదిలివేస్తారు. అటు తర్వాత సఫలత లభించక పోవుట చూసి భయపడి మెదలకుండ కూర్చుండి పోతారు.

సేవా కార్యక్రమములో ప్రగతి ఆశాజనకముగా వుండదు. ప్రజలు తప్పుడు మాటలనే నిజమని అర్థము చేసుకుని విచలితులవుతారు. అట్లు కానిచో సఫలతతో లభించిన అహంకారము వారిని దిగ్భ్రాంతులను చేస్తుంది. ఈ మొత్తము బాధలు మరియు దారి తప్పు పరిస్థితులు ముందునుండే తెలిసి అర్థము చేసుకొని కర్తవ్యమును నిర్వహించవలెను. అయితే సేవా ధర్మము యొక్క పాలన, నిర్వహణ చేయబడుతుంది. ఇది కూడా ఏమవుతుందంటే సేవా ధర్మము అనుసరించిన తర్వాత దాన్ని తమ జీవన లక్ష్య ముగా చేసుకుని దానిని సాధన స్థాయిలో చేయుటతోనే పొరపాటు జరుగును. ఆ పొరపాట్లు స్వభావసిద్ధమో లేక పరిస్థితుల కారణమో లోక సేవికుణ్ణి సాధనా పథము నుండి దూరము చేయును.

మనము ఇక్కడ తప్పనిసరిగా గుర్తు పెట్టు కోవలసినదేమిటంటే మార్గదర్శకులుగా అవ్వవలెనంటే నేతృత్వ బాధ్యత ఒక్కటే కాదు. అతని చరిత్ర ఎలాంటిది అనేది కావలెను. పూర్వ కాలములో ప్రజలందరి మనస్సులను సరిదిద్దే శ్రేష్ట కార్యమును ఎవరైతే చేపడతారో వారు ఈ కార్య క్షేత్రములో ప్రవేశించుటకు ముందు బ్రాహ్మణుల వంటి నిష్ట, సాధువుల వంటి ఉదారత్వము మరియు ఆత్మీయతలను పాటించుటకు ఈ లక్షణాలను అభ్యసించే వారు. ఈ అభ్యసించుటలో వారు ఎంత నేర్చుకున్నారన్న దాని మీదే వా రి సేవ సాధనలు సఫలమవుతాయి. అదే నిజమైన మనస్సుతో ఉన్నత మైన ఆలోచనలతో సేవాధర్మమును ఆచరిస్తే దాని ఫలితము, లోకకళ్యాణము కంటే కూడా ఎక్కువగా ఆత్మాభివృద్ధి రూపములో లభించును. ఈ విషయములను మనస్సులో పెట్టుకుని ప్రజ్ఞా పరిజనులకు యుగశిల్పి యొక్క భూమికను నిర్వహించు నిమిత్తము ముందు నిలుచు సమయములో ఈ విషయము బాగా దృష్టిలో పెట్టుకుని అతని స్థాయి, వ్యక్తిత్వము సామాన్య ప్రజల స్థాయి, వ్యక్తిత్వము కంటే ఎంతో ఎత్తులో వుండవలెను.

ఇందుగురించి ఏమి చేయవలెను? మనము ఏ విషయమునైనా పరిశీలించే విధానమును మార్చుకోవటమే మొదటి కర్తవ్యము. అందరికి తెలిసినదేమంటే లోభం,మోహము మొదలగు భంధనాలు ఆదర్శ మార్గములో నడిచే వారికి సంకెళ్ళుగా తయారగును. విలాసవంతమైన జీవితము గడుపు వారికి దురాశ కలవారికి అన్నీ కూడబెట్టు వారికి లాభాల పేరాశ ఈ విధముగా బంధించి వుంచును. వారికి పరమార్థపు మంచి మార్గములో నడిచిననూ ఏమి ఆనందము లభించదు. తరాజుపై రాళ్ళతో తూచినచో వారిలో స్వార్థము ఎక్కువగా పరమార్థము అతి తక్కువగా ప్రకటితమగును. ఇందువలన వారి వ్యక్తిత్వములో ఒక్క ఆవ గింజంత లోటు ఏర్పడినదంటే వారు పరమార్థ ము నుండి దూరమగుదురు. అంతే కాక ఆడంబరమును కూడా చేస్తూ వుండును. అయితే అంత తక్కువ ఖర్చుతోనే లోకసేవకుడు 'పుణ్యాత్మ' అను అత్యధిక గౌరవమును పొందును. ఇందులో కూడా ఎంత పోగొట్టుకున్నాడో, ఎంత సంపాదించుకున్నాడో లెక్కలు వేసుకుంటూ వుంటాడు.

రెండవ అడ్డంకి వ్యామోహము. శరీరము పట్ల మరియు కుటుంబ సభ్యుల పట్ల ఎక్కువ మమతను జోడించి వారిని ఆనందముగా వుంచుటకు ప్రయత్నించును, ఉచితానుచితముల తేడా లేకుండా తన వారి

కోసము ఏదైనా చేస్తూ వుంటారు. వారికి పాప పుణ్యముల ప్రసక్తి లేకుండా వారి కుటుంబ సభ్యుల జీవితమే వారికి పెద్ద ప్రపంచముగా కనబడును. అదే నిమిత్తము గానుగ లాగా పిండి పట్టుట, అగ్ని లాగా మండుట మరియు మంచు లాగా ఎప్పటికీ అలాగే కరుగుతూ వుంటారు. కుటుంబ బాధ్యత నిర్వహణ, సభ్యుల పట్ల తమ కర్తవ్యాన్ని నిర్వహించుట ఒక విషయము. అలా కాకుండా వారిని సౌకర్యాలతో ముంచి వేసి అనుచిత మైన ప్రేమతో చాలా అసహ్యకరముగా ప్రవర్తించుట రెండవది. మోహముతో కూడుకున్న ప్రజలు రెండవ దానిని తమ వశము చేసుకుంటారు. ఇందుగురించి ఎప్పుడూ వారిని హెచ్చరిస్తూ వాని మీద అనవసరపు ధనమును వెచ్చిస్తూ వుండుట కంటే వారిని మంచి ఆలోచనల వైపు ప్రేరేపితులను చేయుటయే ఉత్తమము. గారాబము, అతిప్రేమ ఇవ్వకూడదు. అయితే ఈ విషయము మోహమనే అంధకారములో ఉన్న వారెవరైనా వినరు. మరి ఎవరు ఎవరికి చెప్తారు? జ్ఞాన వైరాగ్యములను గురించి చెప్తూ ఉండే వారే వినే బక్తజనుల కంటే కూడా అసమర్ధుడైన కాని వినే వారు ఏవిధముగా చెప్పుచున్నను "నిజము చెప్పారు స్వామి" అంటూ తలవూపుతూ వుంటారు.

కుటుంబాన్ని పోషించుట ఎవరికీ భారము కాకూడదు. ఎందుకంటే ఏ కుటుంబములో నైనను ఎంతమంది సభ్యులు తమ కాళ్ళ మీద తాము నిలబడగలరు. మరియు ఎంతమందికి వీరు చేయూతను ఇవ్వగలరు. సమర్ధతవున్నది. కాని వారిని మోహావేశముతో అలా కాకుంటే అవమానము జరుగుతుందనే భయముతో వికలాంగుల వలే సోమరుల వలే తయారయ్యేదరు. సంపాదించే వ్యక్తి ఒక్కడే కష్టపడును. వేరే వారు సమర్ధులై వుండి కూడా అసమర్ధుల సమూహములో బద్ధకస్తులై నిర్లక్ష్యవైఖరిని అనుసరిస్తూ మెదలకుండా వుంటారు. ఈ ప్రకారము గానే ఖర్చు చేయుట ఎప్పుడైతే అలవాటు అవుతుందో అప్పుడు ఖర్చు యొక్క వివరము కూడా అంత భారీగా అవుతుంది దానితో కుటుంబ పోషణ చేశారు, అన్న పేరు మాత్రమే వుండును. నిజానికి ఇక్కడ కుటుంబ సభ్యులను తృప్తి పరచవలసిన బాధ్యత వున్నది. కుటుంబ సభ్యులను పోషించుట చాలా సరళము. కాని తృప్తి పరుచుట చాలా కష్టము. కోడలి ఒడిలోనుండి మనవరాళ్ళను, మనవలను తీసుకొని భుజాలమీద ఎక్కించుకుని తిరిగే ముసలి వారు కూడా తక్కువ లేరు. సంపాదించే కొడుకు అనుచిత భోగ విలాసములో మునిగి తేలే వాడైనను ముసలి తండ్రి తన ఫెన్షన్ మొత్తము అతని చేతిలోనే పెడుతూ వుంటాడు. ఆ తరువాత అతని దీనావస్థ చూడతరము కాదు. జీవితము మొత్తములో సంపాదించిన ధనమునకు అసమర్ధులైన పుత్రులను భాగస్తులను చేసినచో ఏమి తెలుస్తుందంటే వ్యామోహము ఏ విధముగా ఉచితము కానిదని మరియు ప్రచారములో వున్న ముసుగును కప్పుకుని తనకు తాను నిర్దోషి అనిపించుకోవాలని ప్రయత్నిస్తాడు.

ఈ పరిస్థితి చాలా కొద్ది సమయము మాత్రమే ఇక్కడ కీర్తిని కలిగి వుంటుంది. ఇంకొకటి ఏంటంటే ఈ రోజులలో పిల్లలు పుట్టడము తరువాత ఆనందముగా పండుగ చేసుకోవడము తరువాత ఆ పిల్లలే తలమీద పెద్ద పర్వతం లాగా బరువు గా తయారవ్వడము కూడా కలుపవచ్చును. ఈ "మోహము" పరమార్ధపు దారిలో పెద్ద అడ్డంకి అని చెప్పవచ్చు. దీని తర్వాత లోభము కూడా వున్నది .లోభ, మోహముల సంబంధము ఎలాంటిదంటే రావణ, అహిరావణుల వంటి సోదరసంబధము లాంటిది.

ఆత్మ కళ్యాణము మరియు లోక కళ్యాణము అను సాధనలను చేసే వారికి శరీర పోషణ, పరివార బాధ్యతలను నిర్వహించే సమస్యలు ఏ మాత్రము అడ్డంకి కానే కావు. లోభము, మోహము అనునవి మాత్రమే అభివృద్ధికి భూత, పిశాచముల వలే అడ్డుపడును. అలాగే మంచి ఆరోగ్యపు పరిస్థితులు వుండి కూడా నరకపు బాధలు అనుభవిస్తున్నట్లుగా ఎల్లప్పుడు కలత చెందుతూ వుండును. ఈ మార్గములో మరో అడ్డంకి వున్నది. అది "అహంకారము" ఇది చూడడానికి కనిపించదు. తెలుసుకోవడానికి కూడా తెలియదు. వేరే దానితో పోల్చుటకు కూడా లేదు. ఇందువల్లనే దీనిని అంతమొందించుటకు కూడా కుదరదు. ఫలితమేమిటంటే హృదయమనే బిలములో స్థిరముగా వుండి అభివృద్ధి చెందుతూ ఉండును. దీని వల్ల ఎంత నష్టము సంభవిస్తుందంటే లోభ, మోహాల వల్ల జరుగు ప్రమాదముల కంటే కూడా ఎన్నో రెట్లు ఎక్కువ.

అహంకారము అంటే అందరిలో తమకే ఎక్కువ గౌరవము,శ్రేయస్సు, పదవి, గొప్పతనము లభించాలని, అందరిలో తనే అధికుడనని నిరూపించుకోవాలని చేయు ప్రయత్నమునకే అహంకారము అని పేరు. ఈ కాంక్ష లో పడి పోయి ప్రజలు చిత్ర, విచిత్రమైన వేషాలు వేయుటను మనము చూడవచ్చు. కేశాలంకరణ, వస్త్రాలంకరణ, సౌందర్యపు ఆభరణాల అలంకరణలు ఈ రోజులలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. ఫ్యాషన్ యొక్క పేరుతో ఎంత ధనము,ఎంత సమయము నష్టమగునో తమ శరీరమును అలంకరించు ప్రతి ఒక్కరికి తెలుసు. తమను సుందరముగాను, నవ యౌవనవంతులుగాను, ఆకర్షణీయముగాను, సభ్యత కల వారిగాను, ధనవంతులుగాను తమకు తాము వ్యక్త పరుచుకొనుటకు ఇంతటి ఖరీదైన జంజాటములో ఇరుక్కుని తమ యొక్క వాస్తవ స్థితిని మర్చిపోయి ఇతరత్రా విభిన్న పద్ధతులలో తమను తాము ప్రదర్శించుకొనుటకు కష్ట పడుతూ వుంటారు. దీని తర్వాత తళుకు, బెళుకుల ప్రదర్శన కూడా ఇలాంటిదే. దీనిలో కూడా తమ నివాసమును, ఇంటిలోని ఫర్నిచర్‌ను, వాహనాలను, నౌకర్ల ఏర్పాటు మొదలగు విలాసవంతమైన సాధనాలను కూడబెట్టుటలోను ఎంత ధనము, ఎంత శ్రమ వృధా అయినను కూడా తాము ఎంతటి భాగ్యవంతమైన స్థితిలో జీవితమును గడుపుతున్నారో అని ఇతరులను భ్రమింపచేయుటకు ఎంతో శ్రమించును. వాస్తవముగా వారికి అగు ఖర్చు కంటే కూడా ఎన్నో రెట్లు అధికముగా ఖర్చు పెట్టును. ఇతరులెవరైనా వీరిని గమనిస్తున్నట్లుగా వీరికి అనిపించినచో మాటి మాటికి ఎంతో ధనమును విలాసముగా, వృధాగా ఖర్చు చేస్తూ వుంటారు. అప్పుడు ప్రజలు వీరిని చూసి " వీరి దగ్గర నిజముగానే చాలా ధనము వున్నది . కనుకనే ఇంత విలాసవంతమైన జీవితమును గడుపుతున్నాడనే , అనవసరపు ఖర్చు చేసినా కాని వీరికి లేమి అన్న సమస్య లేనే లేదు " అని భావించాలని వీరి తాపత్రయము. గొప్పతనమును పొందుటకు ప్రజలు ఎండ మావుల వెంట పరుగులు పెట్టుట అను నాటకములాడతారు. ధనమును నీరు లాగా ప్రవహింపచేసిన తరువాత (ధనము అయిపోయినప్పుడు) అత్యవసరపు అవసరాలను ఏ విధముగా తగ్గిస్తారో చూసిన యెడల ఎవరైనా ఆశ్చర్యచకితులు అయిపోవుదురు. ముందునుండే నిజమైన అవసరమేది అని ఎవరైనా అంచనా వేయవచ్చును. ఐనా కూడా అహంకారము యొక్క ఉన్మాదము ఆడంబరమును చూపించుటకు పీడిస్తూ వుండును.

ఈ విషయము సామాన్య ప్రజలకు సంబంధించినది. ఇప్పుడు విశిష్ట వ్యక్తులుగా భావించబడుతున్న వారి గురించి

పరిశీలిద్దాము. ఆదర్శ వాదులు, త్యాగులు, అధ్యాత్మ వాదులు, యోగులు, లోకసేవికులు మొదలగు వారి రూపములో ప్రఖ్యాతి పొందిన వారు. విశ్లేషించి చూడగా వీరి మనస్సులలో కూడా అహంకారమనే దొంగ తానీషా వలే సింహాసన మధిష్టించి కూర్చుని కనిపించును. సాధువులు నివసించు ప్రాంతము, సంస్థ, వ్యవస్థ మొదలైనవి ఏవైననూ కూడా పెద్ద మనుషులుగా భావించే వారి ప్రతిస్పర్ధలతోనే ప్రారంభమగును. తరువాత దానిని నడుపువారందరిలో కూడా ' నేను ఈ సంస్థకు పెద అని ఒకరంటే ఇంకొకరు కాదు నేను పెద్ద ' అనిపించుకోవాలని చూస్తూ వుంటారు. ఒకే సంస్థకు సంబంధించిన సభ్యులు, ఒకే లక్ష్యమును ప్రచారము చేసే వారు అయివుండి కూడా ఈ విధముగా ఎందుకు పోట్లాడుకుంటారు ? ఒకరు ఇంకొకరిని ఎప్పటికి తక్కువ చేసి చూపుటలో ఇంతటి ఆసక్తి ఎందుకు? ఇందుకు నిజమైన కారణము సామాన్య మానవుల ఆలోచనలకు అందదు. వారికి ఏదో ఒకటి చెప్పి దారి మళ్ళిస్తారు. ఏ విధముగా చూసినా కాని వారి ఆధిక్యతను నిరూపించుకొనుటకు చూస్తారు. మధ్యలో వేరేవారెవరైనా అడ్డముగా వచ్చినచో ఒకరు ఇంకొకరిని నాశనము చేసుకొనుటకు కూడా వెనుకాడరు. వ్యవస్థలు నాశనమగుటకు మొట్టమొదటి కారణము అహంకారమే. మనో మాలిన్యము, కలహము కారణముగా ఏదో ఒకటి చాటింపు వేస్తూ వుంటారు. కాని ఇదే పెద్ద కట్టడములో పగులు ఏర్పడినచో కారణము వెదుకుటకు లోతు వరకు దిగితే తెలిసేదేమంటే అహంకారమనే ఎలుక తన తోకను ఊపుతూ , మూతిని తిప్పుతూ తన కళానైపుణ్యమును ప్రదర్శిస్తూ వుండును.

ఉద్యోగమును, పిల్లలను విడిచిపెట్టి వచ్చేవారు కూడా ఈ అహంకారము నుండి తప్పించు కొనలేరు. ఏదైనా కోరిక మనిషి అంతరంగములో వున్నదంటే ఉద్యోగము ద్వారా పొట్ట నింపుకోవడమే అయినా క్రమము తప్పకుండా ధనమును సంపాదించి కూడబెట్టును.చచ్చిపోయే సమయములో ఎన్నో లక్షల ఆస్థిని విడిచి వంటరిగా వెళ్ళిపోవును. అదే విధముగా లోకసేవికులు ఆధ్యాత్మవాది గా ఉన్ననూ అహంకారము వీడనట్లైనచో వీరి కాళ్ళను కడుగుటకు చాలామంది దుర్బుద్ధి కలవారు తయారయ్యెదరు. ప్రజలను మోసగించుట, ఇబ్బంది పెట్టుటను చూడవచ్చును. రాబోవు దినములలో కళానిపుణులు, చమత్కారపు గొప్పలు చెప్తూ అలాగే ఇంకనూ ఏమేమో చేస్తూ వుండటము చూస్తుండవచ్చును. సర్వ సామాన్యమైన జీవితములో అలాంటి వ్యక్తుల నీడ పడుట కూడా ఒక శాపముగా చెప్పవచ్చును. వారు ప్రజల మేలు కోరి చేయు పనులను పరిశీలించి చూసినట్లైనచో తెలిసేదేమంటే వారు నిర్వహించు పనులలో ఎక్కువ ప్రజలకు అనర్ధాన్ని కలిగించేవే అయివుండును. ఇందువల్లనే ఉన్నత క్షేత్రాలలో ప్రవేశించు వారు లోభము, మోహము, అహంకారము,ఆడంబరపు వివిధ లక్షణములు త్యజించిన తర్వాతనే ఈ మార్గములో కాలు మోపుట ఎంతైనా అవసరము. లోక సేవికులలో నమ్రత, నిరహంకారము ఉత్పన్నము చేయుటకు పూర్వ కాలములో ఇంటింటికి భిక్ష కోసము వెళ్ళే బాధ్యత వుండేది. వీరికి ఇంట్లో కూర్చున్నా కాని గడిచే అవకాశాలు చాలా వున్నాయి. ఇది వీరికి పెద్ద సమస్య కానే కాదు, కాని అహంకారము ను నశింప చేయుటకు ఏదో ఒకటి చేయవలెను. ఇలా చేయకుంటే సాధువులెలా అవుతారు? బ్రాహ్మణులు ఎలా అవుతారు? లోక సేవికులెలా అవుతారు?

గాంధీ గారి ఆశ్రమములో నివసించు వారికి మరుగుదొడ్లు శుభ్రపరుచుట, ఊడ్చుట వంటి చిన్న పనులుగా భావించే వాటిని కూడా వారు ఎంతో పరిపూర్ణ శ్రద్ధతో, తత్పరతగా చేయవలసి వుండేది. ప్రజ్ఞామిషన్ యొక్క పరంపర కూడా ఇదే. ప్రత్యేకమైన ఆశ్రమ వాసులకు శ్రమ దానము తప్పకుండా చేయవలయును. కాలువలు శుభ్రపరుచుట, ఊడ్చుట, చెత్త ఎత్తి పారవేయుట వంటి కార్యక్రమాలెన్నో చేయవలయును.

కొందరు వ్యక్తులు ఎలా ఆలోచిస్తారంటే మేము సంస్థ నుండి జీవన భృత్యమును స్వీకరించి ఎందుకు పని చేయాలి? తమ తిండి ఖర్చుల పేరుతో జీతమును తీసుకుని పని చేసే వారి కంటే మేము శ్రేష్టమైన వ్యక్తులుగా ఎందుకు

ఉండకూడదు ? కొంతమంది ఈ కారణము తో పని కూడా చేయరు. ఈ సంకోచము వెనుక ఏ సిద్ధాంతము పని చేయకుండా అహంకారము మాత్రమే పని చేయును. నెలకు వెయ్యి రూపాయల పని చేసి ఎవరైనా వంద రూపాయలు మాత్రమే తీసుకుంటే మిగిలిన తొమ్మిది వందల రూపాయలు వారి పేరున అంశదానము అగును. శాంతికుంజ్ పరంపరలో ప్రతి ఆశ్రమ వాసి ఇతరులందరిలాగా నే జీవన భృత్యము ను ఆశ్రమము నుండే స్వీకరించవలెను. వారి వారి వ్యక్తిగత సంపాదనను, లేక ఫెన్షన్ ను ఆశ్రమములో అంశదానము చేసే ఏర్పాట్లు చేయడమైనది. లోక సేవికులు ప్రజలనుండి జీవన భృత్యమును స్వీకరించినచో అతను శ్రామికుని లాగా ప్రవర్తించలేడు. లేకపోతే శ్రద్ధ కలిగిన వ్యక్తి జీతమును దక్షిణ రూపములో తీసుకుంటూ గౌరవమును పొందును. నిజమైన లోకసేవికునికి అలాంటి నమ్రత అవసరము.

ఇక్కడ మరియొక విషయము కూడా గమనించవలెను. కాలనేమి లాగా ఎల్లప్పుడూ కుతంత్రపు ఆలోచనలు చేస్తూ, లేకుంటే లోక సేవికుని మార్గములో అంతరాయము కలిగిస్తూ వుండే వారి నుండి రక్షించుకొనవలెను. ఈ విధముగా రక రకాల వ్యక్తులు వున్నారు. పూర్వకాలములో ఎవరైనా సద్విచారములను తెలియచెప్పి మనోబలాన్ని పెంచి సాధనా క్షేత్రములో సహకారము ఇచ్చే వారుండే వారు. కాని ఈ రోజులలో ఎక్కువ మంది ఎలాంటి వ్యక్తులు వున్నారంటే మాయావి కాలనేమి పాత్రను తామే ధరించి మంచి మంచి వ్యక్తులను పదవీచ్యుతులను చేస్తారు. రావణుని సోదరుడు కాలనేమి నిర్వహించిన నీచ కార్యాలు పురాణ కధలలో ఎన్నో చోట్ల వర్ణించ బడినవి. అతను త్రేతా యుగములో వచ్చెను. కాని కాలముతో బంధించబడలేదు. దుర్బుద్ధిని కలుగచేసే పనిని అతను ప్రతి యుగము లోనూ చేస్తూ వచ్చెను. అతనే శూర్పణఖ యొక్క ముక్కు, చెవులు కత్తిరించు పరిస్థితిని రామ లక్ష్మణులకు కలిగించెను. సీతను అపహరించు సలహా రావణునకు ఇతనే ఇచ్చెను. మారీచుడు, కుంభకర్ణుడు, మంధర, కైకేయి ల బుద్ధి తిరుగబడుటలో కాలనేమి పాత్ర ముఖ్యమైనది. ఆ కాలనేమి యొక్క కుటిలబుద్ధి ఇప్పుడు కూడా తన కుతంత్రాలను రచిస్తూనే వుంటుంది. తపస్వి, యోగి, మహాత్మా అలా ఏదైనా వేషములను ధరించి మనశ్శాంతి లేకుండా బలహీన మనఃస్థితి వున్న వ్యక్తులను వెతుకుతూ వుండును. యుగశిల్పులు, ప్రజ్ఞాపరిజనులకు లోభము, మోహము, అహంకారము అను ఈ మూడు లక్షణముల నుండే కాక కాలనేమి పరంపరను పాటిస్తున్న వ్యక్తుల నుండి కూడా జాగ్రత్తగా తమను తాము కాపాడుకొనవలెను.

లోకసేవికుని యొక్క జీవన విధానము

లోక సేవ గురించి మనస్సులో తలంపు పుట్టిన వెంటనే లోక సేవ చేద్దామనే ఉత్సాహము పొందలేరు. దీని గురించి మనము ఆలోచించే విధానము మార్చుకోవలసి వుండును. మనకు ఇంతకు ముందు వున్న సిద్ధాంతములలో కూడా మార్పును చేయవలసి వుండును. అప్పుడు ఎక్కడికైనా వెళ్ళి సేవ చేయుట సంభవమగును. మనిషి దగ్గర వుండు శక్తి అతి స్వల్పము. అలాగే జీవితము కూడా చాలా చిన్నది. కనుక తనకు వున్న అతి స్వల్ప సమయమును తన వ్యక్తిగత విషయములకు అనగా లౌకిక ప్రయోజనాల కోసము వుపయోగించుట లేక పారమార్థిక ప్రయోజనాలలో ఉపయోగించటమా అనునది స్వయముగా నిశ్చయించు కొనవలెను. తమ స్వార్థము కోసము ప్రతి ఒక్కరు ప్రయత్నము చేస్తారు. లోకసేవికులు తమ శక్తులను ప్రజల సేవకు, పరమార్థ ప్రయోజనముల కోసము మాత్రమే ఉపయోగిస్తాడు, అతను తన అవసరాల కోసము, తన సౌకర్యాల కోసము వేరే వారితో భిన్నమైన ఆలోచనా దృక్పథమును ఏర్పరుచుకునే విధానము సామాన్య ప్రజలకు భిన్నముగా వుండవలెను.

లోకసేవికునిగా సమాజములోనికి వచ్చిన తర్వాత కూడా అతను వ్యవహరించు తీరు, ఆలోచనా విధానము మారకుండినచో ఈ మార్గము అతనికి ఎంతో కఠినముగా కనిపించును. మరియు దానిని నిభాయించుట కూడా చాలా సమస్యగా వుండును. ఉదాహరణకు మనకు ఉన్న అవసరాలను గమనించండి. చాలా మంది వ్యక్తులు దీన్ని గురించి ఏమి ఆలోచిస్తారంటే " ధనమును సమృద్ధిగా కలిగి వుండుటయే జీవితము యొక్క ప్రధాన లక్ష్యము. మరియు దానిని పొందుటలో ఎవరైతే సఫలతను పొందారో వారే ధన్యులు.లోక సేవికుని దృష్టి విధానము దీనికి భిన్నముగా వుండవలెను. సాధనాల ఆధిక్యముతో కాక వ్యక్తిత్వము యొక్క శ్రేష్టత ఆధారముగా మాత్రమే ఎవరినైనా శ్రేష్టమైన వ్యక్తిగా తలంచ వలెను. అలా లేనిచో లోక సేవికుడు చిక్కులలో పడిపోవును. సర్వ సాధారణ ప్రజల దృష్టిలో సౌకర్యాలు, మరియు విలాసవంతమైన జీవితమును గడపగలిగినచో జీవితమునకు సార్థకత లభించును అని ఒక విశ్వాసము కలదు . కాని అందరి లక్ష్యముసంపత్తిని కూడబెట్టుటయే అగును. కనుక లోకసేవికుల జీవిత విధానము ఇలాంటి వారికి భిన్నంగా ఉండవలెను.

లోకసేవికుని ఖర్చు నిమిత్తము తక్కువలో తక్కువ అవసరాలు వుండేలాగా అతని వ్యక్తిత్వమును రూపొందించు కొనవలెను. మనము ఎంత ఠీవిగా , పలుకుబడితో, తళుకు బెళుకులతో మరియు సమృద్ధిగా, ఆనందముగా విలాసవంతమైన వస్తువులను ఉపయోగించుకుందామని అలా వున్నచో మనమే అందరిలో గొప్పవ్యక్తుల మనిపించుకుంటామనే ఆలోచన తప్పు. మన ఆలోచనా విధానము ఇలా వున్నచో శ్రేష్టత్వము యొక్క నిర్వచనము మార్చవలసి వుండును, గొప్ప తనము ఐశ్వర్యము, లేక ఠీవి,దర్పముతో రాదు. ఆదర్శవంతమైన వ్యక్తిత్వము, శ్రేష్టమైన ఆలోచనా విధానము అలాగే గొప్పవ్యక్తి కాదగ్గ సద్గుణాలతో కలిసి యుండును. ప్రాచీన కాలములో లోకసేవికుని పరంపర ఆధ్వర్యములో ఎంతమందైతే సాధువులు, ఋషులు, మార్గ దర్శకులు మహాపురుషులు మరియు విద్వాంసులు ఉన్నారో వారందరూ ఇదే విధానమును అనుసరించిరి. ఋషుల యొక్క జీవన విధానము ఎంత నిరాడంబరమో వివరించి చెప్పినచో మళ్ళీ మళ్ళీ చెప్పుటయే అగును. చాణుక్యుడు భారతదేశమును ఒకే రాష్ట్రము రూపములో వ్యవస్థీకరించుట కోసము చంద్రగుప్తునికి మార్గదర్శనము చేసెను. ఎల్లప్పటికీ ఒక చిన్న కుటీరములో వుండే వారు. అదే వారు కోరుకున్నట్లయినచో తనకోసము అధికమైన సామగ్రిని, సౌకర్యాలను సంపన్నమైన జీవితమును గడిపేవారు. కాని లోక సేవికుల ఆదర్శ పరంపర యొక్క రక్షణ నిమిత్తము వారు తక్కు వ అవసరాలను కలిగి వుండే పద్ధతినే పాటించేవారు.

ఈ యుగములో కూడా తక్కువ అవసరాలతో జీవనాన్ని గడిపే మహా పురుషులు వున్నారు. ఉదాహరణకు గోపాలకృష్ణ గోఖలే, మహర్షి అరవిందుడు, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, మహాత్మాగాంధి మొదలగు మహా మానవుల

జీవితములో వారు మంచి సంపన్న స్థితిలో వుండి కూడా తమ అవసరాలను తీర్చుకొనుట కోసము అతి తక్కువ ఉపకరణాలను ఉపయోగించెడివారు. గోపాలకృష్ణ గోఖలే మంచి స్థితిమంతులే. మరియు వారికి సంపాదించినది కూడా సరిపోతూ వుండెడిది. కాని వారు వారి కుటుంబము కోసము ముప్పది రూపాయలకు మించి ఖర్చుచేయకూడదనే ఒక సిద్ధాంతమును వారి జీవిత మంతా పాటించారు. శ్రీ అరవింద మహర్షి ఇంగ్లండు నుండి విద్యాభ్యాసము ముగించుకుని తిరిగి వచ్చినప్పుడు వారికి ఒక నెల జీతము ఐదు వందలుగా నిశ్చయించడమైనది. అరవింద మహర్షి కోరుకుంటే వారు మంచి సంపన్న మైన జీవితమును గడపగలరు. కాని వారు నెలకు 75 రూపాయలు మాత్రమే నెల ఖర్చు క్రింద వాడుకోవాలని నిశ్చయించుకుని అదే ప్రకారము వారి జీవితమును గడిపిరి. ఈశ్వర చంద్ర విద్యాసాగర్‌కు 500 రూపాయలు ప్రతి నెలా జీలము లభించును. వారి కోసము 50 రూపాయలు మాత్రమే ఖర్చుగా వాడేవారు. జీవితాంతము అదే నియమాన్ని పాటిస్తూ సేవాధర్మమును అనుసరించిరి.

మహాత్మాగాంధి తక్కువ ఖరీదుకల ధోవతి మాత్రమే వాడేవారు. మరియు సాత్వి క భోజనమును చేసేవారు. దీనితోనే సంతోషపు అనుభూతి లభించెడిది. ఇందువల్లనే సాధారణ జనులతో కూడా మంచి ఆత్మీయతను పొందేవారు. సామాన్య జనుల మధ్యనే తిరుగుతూ వారి స్థితి గతులను కనుక్కుంటూ వుండేవారు. ఇందువల్లనే విశ్వశతాబ్ది మొత్తములో ఎవరికీ లభించనంత గౌరవము హహాత్మాగాంధికి లభించినది.

ఇక్కడ ముగ్గురు, నలుగురు మహా పురుషుల గురించి మాత్రమే చర్చించడము జరిగినది. అలా కానిచో పపంచములో ఎంతమంది మహాపురుషులు వచ్చినప్పటికీ వారు నిత్యావసరాల విషయములో ఎంతో అవసరమైన వస్తువులను మాత్రమే తమ సొంతము చేసుకునే వారు. సుకరాత్ గారి విషయములో గమనిస్తే మనకీ విషయము బోధపడుతుంది. వారు ఎప్పుడైనా ఏవైనా వస్తువులను కూడబెట్టవలె నన్నచో ముందు తమకు తామే "ఈ వస్తువు లేకుంటే నా పని జరుగదా ? " అని మనస్సులో ప్రశ్నించుకునే వారు. సమాధానముగా "అవును " అని వచ్చినచో ఆ వస్తువును కొనెదరు. లేకుంటే ఆ విషయమును విడిచి పెట్టెడివారు. తక్కువ వస్తువులతో జీవితమును గడుపుట గౌరవముగా, గొప్పతనముగా భావించబడును. ఇక్కడ చూచే విధానము, ఆలోచించే విధానము మార్చుకుంటే "లేమి" అన్న సమస్య వుండదు. ఏదైనా వస్తువు మన దగ్గర లేదు అన్న సమస్య తలెత్తదు.

సాధారణ పరిస్థితిలో జీవితమును గడిపినట్లైనచో ప్రజలు మనల్ని దరిద్రులుగాను, పిసినారిగాను అర్థము చేసుకుంటారు. ప్రజలు చూచే విధానము ఒక్కొక్కసారి ఒక్కో లాగా వుండును. అలా కానిచో నిరాడంబరమునకు ఎప్పుడు అవమానము జరుగదు. అలాగే నిరాడంబరము మీద అసహ్యము ఉత్పన్నము కాదు. మహాత్మాగాంధి ఒకటే ఖద్దరు ధోవతిని వాడుకునే వారు. మరియు సాధారణ జనులకు ఏవైతే ఉపయోగము కాని మరియు ప్రజలు ఏ వస్తువులనైతే తక్కువ స్థాయివిగా అని భావిస్తారో వాటిని మాత్రమే గాంధిగారువాడుకునే వారు. దీనితో వీరికి లభించు గౌరవములో ఎంత మాత్రము తేడా లేదు సర్వ సాధారణ ప్రజలు కూడా అటువంటి వస్తువులను వాడుటలో గౌరవపు అనుభూతిని పొందేవారు. సామాన్యంగా ప్రజలు నీచముగా, అపవిత్రముగా ఉండుటను తప్పకుండా అసహ్యించుకుంటారు. కాని నిరాడంబరమునకు గౌరవమును ఇస్తారు. నిమ్నస్థాయి జనులను నీచదృష్టితో ఎందుకు చూడరంటే వారి దగ్గర సరిపోను బట్టలు లేకపోవుట లేక వేరే వస్తువుల లేమి వుండును. వారి గురించి అగౌరవ భావము కలుగుతుందంటే వారు సోమరితనము కారణముగా మురికిగా వుండుట మూర్ఖత కారణముగా అస్థవ్యస్థముగా వుండుట వలనను అగౌరవ భావము కలుగును. తక్కువ బట్టలు, తక్కువ వస్తువులు వుండుట వలన ఎవరూ చిన్న లేక నీచస్థాయి వ్యక్తులు కాలేరు. పతనము ఎప్పుడు కలుగుతుందంటే స్వచ్ఛత లోపించినప్పుడు అస్తవ్యస్తము కలిగినప్పుడు పతనము

లభించును. మన జీవన స్థాయి ఎల్లప్పుడు స్వచ్ఛముగాను, క్రమశిక్షణగాను ఉండేలా చూసుకొనవలెను. నిరాడంబర రూపధారణ మరియు తక్కువ అవసరాలు కలిగి వుండుట అనే సిద్ధాంతమును మన జీవితములో ప్రవేశింప చేయవలెను.మంచి అభిరుచులు కల నిరాడంబర వ్యక్తి తన గౌరవమును అర్థము చేసుకొను దృష్టిని వికసింపచేసుకొనవలెను.

లోకసేవికులకు తమ స్వరూపపు గౌరవమును దృష్టిలో పెట్టుకోవడానికి గొప్ప చరిత్ర , శ్రేష్టమైన వ్యక్తిత్వము యొక్క అవసరములను తెలుసుకొనవలెను. ఈ విషయములో మనము శ్రద్ధ వహిస్తూ ,వాటిని పాటిస్తూ ఇతరులకు ఏదైనా నేర్పవలెనన్నచో తక్కువ మాటలను వుపయోగించి తన వ్యక్తిత్వము ద్వారా తను చెప్పవలసిన భావాలను ప్రకటిత మయ్యేలా చూడవలెను. వారి గౌరవమును స్థిరపర్చుకొనవలెను. మన స్వరూపమును, వేషము యొక్క గౌరవమును ప్రాచీన కాలములో సాధువులు, బ్రాహ్మణులు లోకసేవను ఒక పరంపరగా మాత్రమే భావించెడి వారు. కాని ఈ రోజుల్లో లోకసేవ అను శబ్దము కాలగర్భములో కలిసిపోయింది. మరియు వర్గమును మాత్రవే ఒక విశేషతగా భావించబడుతుంది. ఎందుకంటే సర్వసాధారణ ప్రజల వలే ఈ పేరుతో సంబంధము కలవారు అందరు అదే నీతి నియమాలను అవలంభించుట మొదలుపెట్టిరి. ఇందువల్లనే వీరి పద్ధతులు మరీ వికృతముగా తయారయ్యెను. కారణమేమంటే ఈ వర్గము వారు ప్రజల శ్రద్ధను కూడా నిర్లక్ష్యము చేయుచున్నారు. ఒకానొక సమయములో సాధువుల వేషమునకు అర్థము ఎలావుండేదంటే ఎటువంటి ఆశలు లేనివారుగా, ఎవరైననూ ఏదైనా ఇచ్చిన యెడల వీరికి అవసరము లేదనుకుంటే వాటిని స్వీకరించక పోవుట, మరియు వీరి వుద్దేశ్యము 'ఎప్పటికీ సేవ చేస్తూ వుండటమే' అన్నట్లుగా వుండెడిది. ఒకసారి ఎక్కువ రూపములను మార్చుతూ తమాషాలు చేస్తూ జీవనమును సాగించు ఒక వ్యక్తి వుండే వాడు. అతనిని ఆ దేశపు రాజు పిలిపించి ఏదైనా ఒక తమాషాను చేసి బహుమతిని స్వీకరించమని ఆదేశమిచ్చిరి. ఆ ఆదేశమును అనుసరించి రూపములను మార్చువాడు ఒక సాధువు వేషమును ధరించి కూర్చుంటాడు. రాజు ఆ సాధువు యెదుట ధనమును, బంగారపు నాణెములను, వెండి ఆభరణాలను మొదలగువాటిని ఎన్నిటినో అతని ఎదుట రాసులుగా పోసినారు. కాని రూపములు మార్చు వ్యక్తి ఆ సంపదల వైపు కన్నెత్తి కూడా చూడలేదు. అతనిని రాజు ఇలా ప్రశ్నించాడు. ' నీయెదుట ఇంతటి రత్న రాసులు పోసివున్నాయి, నువ్వు కావాలనుకుంటే ఇంతటి సంపదను నీ వశము చేసుకొనవచ్చును. కాని ఇప్పుడు నీకు ఎంత బహుమతి లభించగలదు ? నీకిప్పుడు లభించే బహుమతి కన్నా ఆకానుకల విలువ ఎన్నో రెట్లు ఎక్కువ .'

రూపములు మార్చువాడు అప్పుడు సమాధానము ఈ విధముగా చెప్పెను. 'అదే నేను ఆకానుకను స్వీకరించి వుంటే దానితో సాధు వేషమునకు లభించు మర్యాద అంతమగును. ప్రజల మనస్సులలో సాధువుల పట్ల వున్న శ్రద్ధ తగ్గిపోతుంది.' చెప్పేదేమంటే సాధువులకు, బ్రాహ్మణులకు లోక సేవే ప్రధాన జీవన లక్ష్యముగా భావించవలెను. వీరు తమ మర్యాదల పట్ల, నియమాల పట్ల ఎంత దృఢమైన నిష్టను కలిగి వుంటారంటే ప్రజలు వీరిని చూసి శ్రద్ధను పెంచుకుంటారు. లోకసేవికులు తమ స్వభావము, తమ జీవన విధానము, తమ ఆచరణను ఆ స్థాయికి పెంచవలెను. దాన్ని చూసి ప్రజలలో లోకసేవికుల పట్ల శ్రద్ధ అధికమగును.

దీని గురించి ఆత్మ నిర్మాణపు సాధన చేయవలెను. తమ తప్పులను తామే వెతికి దూరము చేయుట, దుష్ప్రవృత్తులను తొలగించుట అలాగే సత్ప్రవృత్తులను తమ స్వభావము యొక్క అంగముగా భావించవలెను. లోకసేవికులు తమ వ్యక్తిత్వమును ఎంతో తీక్షణము , శ్రేష్టము చేయవలసి వుంటుంది. అతని వాక్కు కంటే కూడా ఎక్కువ అతని కర్మలు మాత్రమే ఇతరులకు ప్రేరణ కలిగించును.

వ్యక్తి గతముగా తాము ప్రవర్తించు విధానమును శ్రేష్ఠ పరుచుట, ప్రకాశ వంతము, స్వచ్ఛత కలిగి వుండేలా జాగ్రత్త పడుటతో పాటు, కుటుంబ విషయములో కూడా తమ విధానమును, నడవడిని, నైతిక ప్రవర్తనను ముందు పరిష్కరించవలెను. గృహ యజమాని అయితే కష్టమైన జీవితమును జీవించగలరు. కాని కుటుంబము కోసము సరిపడునంత పరికరములు కావలెను. లోకసేవ యొక్క వ్రతమును చేపట్టిన తర్వాత తమ అవసరాలను తక్కువ చేయవచ్చును. కాని పిల్లల సౌకర్యాలలో అయితే తగ్గింపు చేయుటకు వీలుపడదు.

ఈ విధానమును పాటించినట్లైతే నిరాడంబరము నామ మాత్రముగా వుండగలదు. సేవ-సాధనల లో అయితే నిరాడంబరము అవసరమో ఆ కారణాలు కూడా పూర్తి కావు. ఎలాగంటే నిరాడంబర కారణముగా వీరిని చూస్తే సాధారణ జనులలో తమ వారేననే స్నేహభావము ఉత్పన్నమగును. ప్రజలు లోక సేవికునితో పాటు కుటుంబసభ్యులను కూడా కలియుట వలన కుటుంబ సభ్యులలో తళుకు బెళుకులు మరియు వైభవము, విలాసము కనిపించినట్లైనచో లోకసేవికుల నియమ నిష్ఠల మీద ప్రజలకు సందేహము కలుగును. మరియు వారు లోక సేవికుని యొక్క జీవిత విధానమును ఒక నాటకముగా భావించెదరు. అలా జరగినపుడు లోకసేవికుని ప్రజలెలా భావిస్తారంటే "తన కుటుంబము కోసమైతే అన్ని సౌకర్యాలను సమకూర్చి పెట్టాడు.మమ్మల్ని మాత్రము నిరాడంబర జీవనమును గడుపుటకు ఉపదేశము లిచ్చుచున్నాడు. " అని భావిస్తారు. కుటుంబ సభ్యుల కోసము అన్ని సాధనాలను కూడబెట్టుట లేక కావలసినన్ని సౌకర్యాలను సమకూర్చుట అనవసరము. కేవలము అనవసరమే కాదు . ఏ విధంగా చూసినా ఇంటిలోని పిల్లల మరియు ఇతర సభ్యుల యొక్క సంస్కారము చెడగొట్టినట్లవుతుంది. ఉదాహరణకు ఈ రోజులలో ఒక్కొక్క కుటుంబములో ఎంత సంపద వున్నదంటే , లేక ఎంత ధనమును కూడబెట్టారంటే పిల్లలకు ఎప్పుడు ఎక్కడికి నడిచి వెళ్ళే అవసరమే రాదు. ఉదాహరణకు సైకిల్, రిక్షా మరియు స్కూటర్ లాంటి వస్తువులు కూడబడతారు . సౌకర్యాలేవైనా అధిక మొత్తములో దొరికి నప్పుడు పిల్లలకు ఎంత మాత్రము కష్టపడవలసిన అవసరమే రాదు. మరొకటి ఏంటంటే పిల్లల భవిష్యత్తులో ఎప్పుడైనా సంఘర్షణాత్మక పరిస్థితులు ఏర్పడినచో ఆ పరిస్థితిలను ఎదుర్కొనుట ఆ పిల్లలకు చాలా కష్టమగును.

కుటుంబము కోసము సౌకర్యాలు, వస్తువులు కూడబెట్టడము, ధన సంపద సమకూర్చడము వంటి పనులకంటే కూడా ఇంటి సభ్యులందరిలో సద్గుణాలను వృద్ధి పరుచుటలో మరియు శ్రేష్టమైన ఆలోచనలను అభివృద్ధి పరిచినచో ఎక్కువ శ్రేయస్కరమగును. ధనమును కూడబెట్టి సంపదలను సమకూర్చి తమ కుటుంబసభ్యులను సోమరులుగా, పనికి రాని వారుగా చేయుట కంటే వారిని కష్టపడి పని చేసే వారిగా, జీవిత లక్ష్యమును సాధించే వారుగా, పరాక్రమ వంతులుగా మరియు మంచి గుణవంతులుగా తయారు చేయవలెను. సంతానము యోగ్యులైనప్పటికీ, అయోగ్యులుగా ఉన్నప్పటికీ వీరికి సంపదలను కూడబెట్టి ఇచ్చుట అనునది వ్యర్ధము. సమర్ధత కలిగిన సంతానమైతే వారికి కావలసిన సంపదను వారే స్వయముగా సంపాదించుకొనగలరు. అదే అసమర్ధులైతే వారికున్న సంపదలను కూడా విలాసవంతముగా, దుర్వ్యసనాలకు వ్యర్ధముగా ఖర్చుపెట్టి సంపద మొత్తమును నాశనము చేస్తారు.

తమ ఆదర్శము కుటుంబ సభ్యులందరిలో కూడా ప్రేరణ కలిగించును. సాధారణముగా ఎక్కడైనా ఇంటి యజమాని స్వయముగా తన అవసరాలను తగ్గించుకుని పిల్లల కోసము సౌకర్యాలను సమకూర్చుతారు. అదే పిల్లలను తమ ఆదర్శాలకనుగుణముగా తయారుచేసినచో వారి జీవితము కూడా ఎంతో ఆనందము గాను, సుఖముగాను సాగుటకు వీలగును.వారి భవిష్యత్తు మంచి దారిలో నడువవలెనన్నచో వారి గుణము, సమర్ధత ప్రధాన కారణములు అగును. కాని ధనము వల్ల మాత్రము కాదు. ఈ దృష్ట్యా కుటుంబసభ్యులను తయారుచేయవలెనన్నచో ఎంతో

సమయము పట్టును. విగ్రహమును తయారుచేయవలెనన్నచో ఎంతో నేర్పరితనము, స్థిరత్వము కలిగి వుండవలెను. ఉదాహరణకు విగ్రహమును తయారు చేయువాడు ఒక సాధారణ రాయిని తీసుకుని మంచి విగ్రహ రూపమును తయారు చేయుటకు ఎంతో సమయము పట్టును. అతని మనస్సులో ఏ విధముగా అయితే ప్రతిమ కావాలని నిశ్చయించుకున్నాడో ఆ విధముగా విగ్రహమును తయారయ్యే దాకా ఎంతో స్థిరముగా, ధైర్యముగా చేస్తూవుండును. అలాగే లోకసేవికుడు కూడా తన సంతానమును కుటుంబములోని ఇతర సభ్యులను కూడా ఆదర్శాల వైపునకు మళ్ళించుటకు ఎంతో స్థిరముగా, నేర్పుగా ప్రతీక్షి స్తూ వుండవలెను. దానికి తగ్గ వాతావరణమును కూడా తయారుచేయవలెను.

లోక సేవికుని ఆచరణ మరియు వ్యవహారము

ఎవరినైనా మొదట ప్రభావితము చేసేది లోకసేవికుల నడవడికయే. క్రొత్తగా ఎవరినైనా చూచినప్పుడు వ్యక్తుల రూపము, వేషము మరియు వారు మాట్లాడే విధానములు మొట్టమొదట ఆకర్షించబడతాయి. వారు తినే, త్రాగే అలవాట్లు, వారి జీవన విధానము వారి స్వభావము, వారి ఆచార వ్యవహారములు అయితే తరువాత తెలియును. మనుష్యునికి వ్యవహారము నుండి మాత్రమే వ్యక్తిత్వ పరిచయము జరుగును. వ్యవహారమే మనుష్యుని అంతరంగ పరిస్థితికి దర్పణము వంటిది. ఎవరైనా చూచుటకు ఎంతో సౌమ్యముగా కనిపిస్తారు. వారి రూపము శాంతముగా, మంచి మనస్తత్వము కలిగిన వారుగా వుంటారు. కాని అలాగే భావించి
వారికి చేరువలోనికి వచ్చినచో అతని వాక్కు ద్వారా మొత్తము అతని స్వభావము తెలిసిపోవును.

సంస్కారము లేని మనస్సు అసభ్యకరమైనటువంటి, సమర్ధత లేనటువంటి , అసహ్యకర మైన పనులను చేయుటకు ప్రేరేపిస్తూ వుండును. సంస్కారము లేనటువంటి మనస్సు అదే విధముగా ప్రవర్తించుతూ తమ యొక్క పరిచయాన్ని తెలియచేయును. మరియు మొదటి కలయికలో ఎలాంటి పరిచయము ఏర్పడుతుందో చివరిదాకా కూడా అదే ప్రభావాన్ని చూపించును. చివరిదాకా కూడా అలాగే వుండును. కాని తరువాత వారి ప్రవర్తనలో మార్పు వచ్చినను వారి యొక్క మొదట చూసిన ప్రవర్తన మాత్రమే ప్రభావము చూపించును. ఇందుకోసమే లోక సేవికుని వ్యక్తిత్వమును రూపొందించునప్పుడే వారి ఆచరణ, జీవన విధానము, స్వభావమును ఆదర్శవంతముగా తీర్చిదిద్దుటతో పాటు మన ప్రవర్తనలో మన ఆదర్శమును కూడా వ్యక్త పరచవలెను.

శిష్టా చారము, శాంతస్వభావము మంచి వ్యవహారమునకు ఆధారము. వ్యవహారములో ఈ గుణములను ఆపాదించుట వలన ఆ వ్యక్తి ఎంతటి సంస్కారవంతుడో తెలుస్తుంది. తరుచుగా ఆత్మీయతను ప్రకటించుటలో లేక తమను వేరే వారి కంటే ఉన్నతునిగా భావించవలెనని ఇతరులను ఆదేశించు విధముగా 'నువ్వు, నీ యొక్క' అను సంబోధనలను ఉపయోగిస్తూ వుంటారు. దీన్ని చూస్తే ఏమి అర్థమవుతుందంటే వ్యక్తిలో సేవాభావము వున్నాకూడా మంచి సంస్కారము లేదు. అలా కానిచో కేవలము వారు అహంకారాన్ని పోషించుట కోసము ఈ క్షేత్రము లోనికి వచ్చెను. ప్రతి ఒక్కరిని "మీరు , నువ్వు" అను సంబోధన చేస్తూ అలాగే మాట్లాడుటలో ఆదేశించు విధానము బదులుగా సూచనలిచ్చు విధానమును ఇక్కడ వుపయోగించవలెను. లోకసేవికులు తమ గొప్పతనమును, తన యొక్క పాండిత్యమును ప్రదర్శించుటకు రావడము లేదు.మన కోసము ఏదో సందేశమును తీసుకువస్తున్నారు అనే భావమును ప్రకటించవలెను. మంచి నడవడి అంటే గౌరవించు విధానము మరియు ప్రతి ఒక్క వ్యక్తి పట్ల స్నేహము మరియు ఆత్మీయత యొక్క శ్రేష్టతను ప్రదర్శించవలెను.

స్నేహము మరియు ఆత్మీయత అయితే అన్ని చోట్ల వ్యక్తము అగును. సంస్కారము లేనటువంటి వర్గము యొక్క ఇద్దరు మిత్రులు కలస్తే వారు కూడా స్నేహాన్ని, ప్రేమను ప్రకటిస్తారు. కాని వారి నిర్వచనములో అసభ్యత కలిగి వుంటుంది. దానిని ప్రకటించుటలో పతనము సంభవించును. లోకసేవికులకైతే తమ ఆచరణ వ్యవహారము ద్వారా లోకశిక్షణ చేయవలెను. దానితో పాటే తన వ్యక్తిత్వము కూడా శ్రేష్టము చేయవలెను, కాబట్టి ఇక్కడ వ్యవహారములో స్నేహమును ప్రేమను కలుపుటతో పాటు శిష్టత, శాంత స్వభావముల యొక్క అవసరము ఎంతో వుంది.

శ్రేష్టతతో పాటు శాంతిగా చెప్పుట మరియు ఆవేశము చెందకుండుట వంటి అలవాట్లు లోకసేవికుని యొక్క జీవితములో ఒక అంగముగా మారవలెను. అలాగే చాలా మంది ప్రజలు స్వాభావికముగా కఠోరము గా, మాట్లాడే తత్వమును కలిగివుంటారు. పెద్దగా మాట్లాడుట కూడా అతని స్వభావము లోనే వుండును. వారు తమ సిద్ధాంతముల మీద దృఢత్వము కలిగి వుండు దృష్టితో కఠోరముగా వ్యవహరిస్తారనుట కూడా సంభవమే. కాని కఠినత్వము లోకసేవికుని స్వభావములో వుండకూడదు. సిద్ధాంతముల మాట వచ్చినను లోకసేవికుని వ్యవహారము కటువుగా, కర్కశము కాకూడదు. దృఢత్వము వేరు. కఠినత్వము వేరు.

దృఢత్వము అంటే తమ సిద్ధాంతమును పాటించుట పట్ల, అతని వ్యవహారము పట్ల స్థిరముగా వుండును. ఎన్ని పరిస్థితులు సంభవిస్తాయంటే ఒక్కొక్కసారి సిద్ధాంతముల నుండి విముఖత కలిగే భయము కూడా ఏర్పడుతుంది. ప్రజలు తమ శ్రద్ధ , స్నేహముల మాధ్యముతో సిద్ధాంతులను కూడా ఖండించుటకు చూస్తారు. ప్రజల యొక్క శ్రద్ధ వ్యక్తిగతముగా ఉండి లోకసేవికులను సన్మానించుటకు, అభినందించుటకు కూడా ప్రయత్నించును. అలాగే వ్యక్తి పూజా కార్యక్రమము కూడా మొదలగును. అలాంటి స్థితిలో తమ ఆదర్శాల పట్ల దృఢత్వము కలిగి వుండుట అత్యవసరము. కాని కటుత్వము వహించే అవసరము ఎక్కడా లేదు.

తమ సిద్ధాంతముల పట్ల దృఢముగా వుండి కూడా ప్రజల ఆసక్తి నుండి ఎవరికైతే నియమ నిష్టలు భంగమవుతాయని భయము వుంటుందో వారు వినమ్రత కలిగి వుంటే వారిని వారు ఈ భయము నుండి రక్షించుకోగలరు. మహాత్మాగాంధీ గారి జీవితములో కూడా అలాంటి ఎన్నో సంఘటనలు జరిగినవి. ఎప్పుడైతే ఆయన తన సిద్ధాంతముల రక్షణ గురించి దృఢత్వము వహించిన సందర్భములు ఎన్నో వున్నవి. కాని గాంధీ గారు ఎలాంటి కఠినత్వమును వ్యక్తము చేయకుండానే తమ సిద్ధాంతముల పట్ల దృఢత్వము కలిగి వుండెను. గాంధీ గారి విదేశీ మిత్రులొకరు గాంధీ గారిని విందుకు ఆహ్వానించిరి. విందులో మాంసమును వడ్డించుట చూసి వారిని వారిస్తూ ' నేను మాంసమును తినను ' అని కచ్చితముగా తెలిపిరి. వారి స్నేహితులు దీనిని తిన్నచో ఏమి నష్టము అని ప్రశ్నించిరి. డాక్టర్లు కూడా మాంసమును తినుట ఆరోగ్యాభివృద్ధికి ఎంతో తోట్పడును అని సలహాలను కూడా ఇస్తారు.

గాంధీ గారు ఇలా చెప్పిరి " ఇది నా పద్ధతి నేను ఎప్పుడు మాంసాహారమును తినను. మిత్రులు ఎంతో తర్కించిరి. కాని గాంధీ గారు కూడా వాదించగలరు. వారి మిత్రులు 'మీ సిద్ధాంతము వల్ల ఏమి ప్రయోజనము? ఏ పనులు చేస్తే మనకు లాభము కలుగుతుందో ఆ పనులు చేయని పద్ధతి ఎందుకు' అని మిత్రులు వాదించసాగిరి. ఇది విన్న గాంధీజీ ఈ సమయములో "నేను పద్ధతి యొక్క అవసరమును, ఉపయోగమును వర్ణించుట లేదు. కాని " నేను మాంసమును ముట్టుకోనని మద్యము త్రాగనని మా అమ్మగారికి మాట ఇచ్చినాను.ఇందువల్లే నేను తినను " అని వివరించిరి.

వారి మిత్రులు వెంటనే మారు మాట్లాడక మెదలకుండా వుండిపోయిరి. ఇక్కడగాంధిగారు తమ సిద్ధాంతమునకు రక్షణ కల్పించిరి. ఏ విధముగాను కఠినత్వము కూడా ఉత్పన్నము కాలేదు.అలాగే లోకసేవకుని మాటలు నమ్రతగా, వినయముగా, శాంతముగా వుండవలసి వుండును. వినయమును, శాంతమును మొదలగు వాటిని అంతరంగమునుండి వ్యక్తము చేయవలెను. లేక పోతే మనము ప్రవర్తించు తీరు తెచ్చి పెట్టుకున్నట్లుగా వుంటుంది. చాలా మంది ద్వేషాన్ని, దుర్భావాలను మనస్సులో పెట్టుకుని తీయగా మాట్లాడుట మరియు ఇతరులకు తమను తాము మేలు కోరు వారిగా కనిపించే ప్రయత్నములు చేస్తూ వుంటారు. తన మనస్సులో ఇతరులను మోసగించు భావము వారి ధనమును అపహరించు భావమును కలిగి వుండును. బయటకు వారి ప్రవర్త న ఎలా వుంటుందంటే ఎంతటి తెలివిగలవారైనా సరే వీరి వల్లో చిక్కుకు పోతారు. కాని ఈ ప్రభావము ఎక్కువ సమయము వుండదు. ఈ క్షణిక ప్రభావము కూడా మోసగించుట, వల విసురుట వంటి పనులను చేస్తూ వుండును.

లోకసేవ చేద్దామనే వుద్దేశ్యముతో స్థిర ప్రభావము చూపించును. మరియు వ్యక్తి యొక్క జీవన మార్గమును మార్చును . ఇందువలన అతని ప్రవర్తన అంతరంగము నుండి వ్యక్తము కావలెను. ఆలోచించ వలసినదే మంటే మన మనస్సులో ఎప్పుడైతే సద్భావనలు, వినయము, స్నేహము మరియు ప్రేమ, ఉదార త్వము పెంపొందునో అప్పుడు ఇతరుల పట్ల మంచి

వ్యవహారమును చేయగలుగుతాము. అలా కానిచో ఇది కూడా ఎవరిని వారే మొసపుచ్చుట అగును. లోకసేవికునికి తన ప్రవర్తన గురించి అంతరంగములో ఎంతో పటుత్వము, గంభీరత్వము కలిగి వుండవలెను. కాని దాని కోసము అంతరంగములో సద్భావనలు ఉదయించువరకు తన ప్రవర్తన యొక్క స్థాయిని ఏ మాత్రము క్రిందకు జారిపోనీయ కూడదు. ఎందుకంటే ప్రవర్తన యొక్క వుద్దేశ్యము ప్రభావాన్ని ఉత్పన్నము చేయుటయే కాక దానితో పాటు శిక్షణ కూడా ఇవ్వవలెను. ప్రవర్తనలో ప్రావీణ్యము పొందిన తర్వాత అంతరంగ నిష్టను కోల్పోకుండా వుండుటకు సాధన కూడా నియమిత రూపములో జరుపుతూ వుండవలెను.

అందు అంతరంగ ఏకత్వమును పెంపొందించుటకు ప్రయత్నము చేయకపోతే ప్రవర్తనలో నకిలీతనము అలాగే వుండును. ఏదో ఒకరోజు నిజము తప్పక బయట పడును. కృత్రిమతత్వము గురించి, కపట వ్యవహారము గురించి ఎంత అభ్యాసము చేసిన కాని తన మనస్సుపై నియంత్రణ కొంచెము తగ్గినచో నిజమైన ప్రవర్తన బయటపడును. ఒక చిన్న సంఘటన ఇందుకు ఉదాహరణ . ఉత్తరప్రదేశ్ లోని ఒక ప్రముఖ రాజకీయవేత్త కొండల ప్రదేశములో జన్మించిరి. ఒకసారి వారికి ఏదో పెద్ద ఆరోగ్య సమస్య వచ్చింది. వారు చిన్న తనము నుండే హింది, ఇంగ్లీషు భాషలను నేర్చుకొనిరి. తరచుగా తన మిత్రులతోటి మరియు ఆ భాషలలో మాట్లాడువారి తోటి తాను నేర్చుకున్న భాషలలో సంభాషించెడి వారు. విశేషముగా విద్యావంతులైన వారి తోటి ముఖ్యముగా ఇంగ్లీషులోనే మాట్లాడే వారు. జబ్బు చేసిన తర్వాత కూడా ఎక్కువగా ఆ డాక్టరుతో ఇంగ్లీషులో నే మాట్లాడేవారు. కాని కొద్దిసేపట్లో హిందీలో మాట్లాడుట మొదలుపెట్టిరి. వారి ఆరోగ్యము ఎలాగైతే చెడిపోతూవుందో అలా వారి మనస్సుపై వారి నియత్రణ కూడా తగ్గిపోతూ వుంది.

అలా- అలా కొద్దిసేపు గడిచిన తర్వాత ఆ హింది కూడా రాక అతను తన నిజమైన భాష అయిన కొండభాషను మాట్లాడుట మొదలుపెట్టెను. వినేవారు అతని నోటి నుండి అలాంటి భాషను విని ఆశ్చర్యపోయిరి. ఎందుకంటే వారందరూ ఎన్నో సంవత్సరాల నుండి అతనితో కలిసి పని చేసిరి. వారెప్పు డూ కూడా అతని నోటి నుండి ఆ భాషను వినలేదు.

ఎప్పటికైనా బహిరంగముగా నేర్చుకున్నది మనస్సుని మనము నియంత్రించినంత వరకు మాత్రమే తోడు వుండును. మనస్సుపై నుండి తన నియంత్రణను కొద్దిసేపు తప్పించినచో వ్యక్తి యొక్క అంతరంగములో వున్న దుర్గుణాలు పైపైకి వచ్చును. ఇది ఐతే మానసిక విజ్ఞానము యొక్క అంశము. దీనిని పూర్తిగా అర్థము చేసుకుని సమాజసేవ గురించి క్షేత్రములో ప్రవేశించు ప్రతిఒక్కరు తన జీవితము యొక్క ప్రవర్తనా సరళిని తన అంతరంగములో ముందే స్థాపించవలెను. అంతరంగమునకు ఈ విధముగా అభ్యాసము గావించినచో మనఃస్థితి అదే సంస్కారములలో అదే పద్ధతిలో వుండిపోవును. ఎలాగంటే బాహ్య ప్రవర్తనలో దాన్నే ప్రతి బింబించును. " **స్వయం ఆచరేణ శిక్షయేత్** " ఈ సిద్ధాంతము ఋషులు మనకు ఇదే విధముగా తెలియ చేసిరి. దానిని మనము చక్కగా మన జీవితములో అన్వయించుకొను ప్రయత్నము చేయవలెను.

లోకసేవికుని యొక్క సామాజిక వ్యవహారము ఎలా వుండాలి

లోకసేవికునికి వేరేవారిని కలిసేటప్పుడు వారికి మంచి ప్రేరణలు అందించేటప్పుడు నిందలనుండి, ఆలోచనల నుండి ఎల్లప్పుడు రక్షించుకొనవలెను. ఆ ఆలోచనను సరిదిద్దే విధానము నుండి చేసినది కావచ్చును,కాని వినేవాళ్ళ మనస్సు మీద దుష్ప్రభావము ఏర్పడే ప్రమాదము వున్నది. వారు తమకే అవమానము జరిగినదని భావిస్తారు. మరియు

వైరమును వహిస్తారు. ఎలాగంటే ఎవరితో నైనా చెపితే " నువ్వు ఒట్టి తప్పుడు మనిషివి, అలాంటి పనులను ఎందుకు చేస్తావు ? ఐతే ఆ వాక్యములో వ్యక్తి పట్ల ద్వేషభావము వ్యక్తమగును, చెప్పేవారు శ్రేష్టమైన ఆలోచనలు వున్నవారే, కాని వారి మనస్సులో కూడా శతృత్వము, ఈర్ష్య కలిగి వుంటారు. అదే సరిదిద్దు పద్ధతిలో చెప్పవలెనంటే ఈ విధముగా చెప్పుట మంచిది. 'ఈ పని చేస్తే ఎక్కువ సమస్యలు వస్తాయి. ఇటువంటి దుష్పరిణామము ఏర్పడుతుందని మీకు తెలియక పోవుట వలన మీరిలా చేశారు. మీరు భవిష్యత్తులో అలా చేయకుండా జాగ్రత్త పడవలెను. చేసినచో దుష్పరిణామాలను ఎదుర్కొనవలసి వచ్చును'. ఇలా అవసరము వచ్చినప్పుడు జరిగిన పొరపాటును సరిదిద్దుతూ మార్గనిర్దేశము చేయగలరు.

కాని అలాంటి సూచనలను కూడా వేరే వారి ముందు ఇస్తూ వున్నచో అది స్వీకరించు వారి మనస్సులో గాయాన్ని కలిగించును. జరిగే పొరపాట్లనుసరిచేసే వుద్దేశ్యముతో ఏకాంతములో లోకసేవికుడు మరియు ఆవ్యక్తి వున్నప్పుడు మాత్రమే తెలుపవలెను. నిందా ఆలోచనల నుండి రక్షించుకుంటూ సమీక్షించుట, సూచన లిచ్చుట ఏకాంతములో జరుగ వలెను. కాని ప్రశంశించుట , పొగడుట వంటివి చేయవలసి వచ్చినప్పుడు ఎలాంటి అవకాశమును జారవిడవ కూడదు. సేవా కార్యములో ఎవరైనా వ్యక్తులు ఏదైనా సహకారమందించుటకు వచ్చినట్లైతే వారి లోని మంచి తత్వములను ధర్మ చింతన చేసే నిష్టను కలిగి వుంటారు. వ్యక్తి యొక్క పనులకు, అతనికున్న శ్రద్ధకు ప్రశంశ లభించిన యెడల అతనికున్న మంచి భావములకు ప్రేరణ లభిస్తుంది. ప్రశంశ అందరి ముందు చేయవలెను. కాని ఆ ప్రశంశతో పాటు అతనిలో గర్వము,అహంకారములు ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకొనవలెను.

అనవసరమైన ప్రశంశలతో వ్యక్తిలో గర్వము, అహంకారములు కూడా ఉత్పన్నమగును. మరియు ఆ ప్రశంశలు ముఖస్తుతి చేస్తున్నట్లుగా వుంటుంది. ప్రశంశ మరియు ముఖస్తుతి చేయుటలో అమృతం మరియు విషములో వున్నంత తేడా వున్నది. ప్రశంశ చేస్తే వ్యక్తికి ప్రోత్సాహము లభిస్తుంది. మరియు అతను తనను తాను అభివృద్ధి చేసుకొనును. ఎప్పుడైనా ముఖస్తుతి చేసినచో వ్యక్తికి గర్వ అహంకారములు కలుగును. పతనము చెందించును. మరియు దిగ్భ్రాంతులను చేయును. ప్రశంశ చేయుట అనునది ముఖస్తుతి చేయుటలో పరీక్ష వంటిది. ఎవరైనా వ్యక్తి యొక్క గుణములను పొగడుట చేసినచో అతని పనులతో పాటు అతని నిష్టను, భావాలను సంబోధించి మాట్లాడుట జరుగును. అయితే ఇది ప్రశంశ అగును. దానితో సాధారణ వ్యక్తి కూడా 'ఈ గుణము కారణముగానే మాకు ప్రశంశలు లభిస్తున్నాయనే భావించును.' కనుక ఈ గుణములను అభివృద్ధి పరుచుకొనుటకు ప్రయత్నించును. ముఖస్తుతి చేయువ్యక్తి యొక్క స్వరములో తరచుగా హీనభావము కనిపించును.

ప్రశంశ నుండి ప్రోత్సాహము అయితే లభించును. కాని దాని కారణముగా అహంకారము జనించదు. ఇందువలన ప్రశంశించ వలసిన వ్యక్తిని ఎవరితోనూ పోల్చవద్దు. మరియు అతని దోషములను గుణముల రూపములో వర్ణించకూడదు. ఈ తరహా ప్రశంశ వ్యక్తికి తన ఇష్టమైన దిశలో ముందుకు వెళ్ళుటలో ప్రేరణ ఇచ్చును. లోపములు మరియు విశేషతలు అందరిలో వుండును. స్వయముగా లోకసేవి కూడా పరిపూర్ణముగా ఏ దోషములు లేకుండా సమస్త విశేషతలు కలిగి వుండరు. తమ లోపములను దూరము చేయుటకు ప్రయత్నశీలురు అవుతారు కాని వారి చర్చ సార్వ జనిక రూపములో అందరి యెదుట వినుటకు ఇష్టపడరు. ఎప్పుడు తన తరుపు నుండి ఎవరినీ కూడా వ్యక్తిగత లక్ష్యముగా చేసి విమర్శించకూడదు. సామాన్య సిద్ధాంతముల రూపములో అతని విశ్లేషణ వేరేగా వుండును. అట్లు కానిచో వ్యక్తి గత దోషారోపణ రూపములో దానిని చర్చించుట ఆ విషయమునకు సంబంధించిన వ్యక్తి మనసులో లేని దుర్మార్గము ఉత్పన్నము చేయును. కార్యకర్తలకు తమ దోషములను సరిచేయుటతో పాటు మంచి సద్గుణాలను వికసింపచేసుకొనుటకు ప్రోత్సాహము ఇవ్వబడును. అయితే లోకసేవకుని సంస్కారవంతునిగా చేయు ప్రయత్నములో ఎక్కువ తీక్షణత వుండును.

ప్రజలతో సంప్రదింపులు జరిపే సమయములో శ్రేష్ఠమైన వ్యక్తిత్వము,మరియు శాంత స్వభావములను కలిగివుండుట అలాగే వారిని ప్రశంశించుట మరియు ప్రోత్సహించుటతో పాటు లోకసేవి ఏ విషయములను చర్చించుటలో నైనను ఎంతో ధైర్యమును కలిగి వుండవలెను. లోక సేవికుడు స్థిర నిశ్చయముగా ప్రజలకు సందేశమును చేర్చవలెను. ప్రజలు అతనిని తమ ప్రతినిధిగా, మార్గదర్శకుని రూపములో చూస్తారు. ఇందువలన వారు తమ సమస్యలను మరియు కష్టముల మీద దృష్టిని నిలిపి, తమ బాధలనన్నిటిని లోకసేవికి

తెలియ చేయుటకు ఎంతో ఆతురతను కలిగి వుంటారు. లోకసేవి ప్రజల వద్దకు సందేశమును తీసుకుని వెళ్ళి వారికి సరైన రీతిలో వివరించి వారిని వుత్సాహపరుచును. కాని లోకసేవకులు చెప్పదలచిన విషయము ప్రజలకు వివరించేటప్పుడు వి నే వారు కూడా వినడానికి సిద్ధమై నప్పుడు మాత్రమే లోకసేవి ప్రయత్నము సిద్ధించును.

ప్రజ్ఞా పరిజనుల కోసము ఏడు సూత్రాలు

జూన్ 1971 వ సంవత్సరములో పూజ్య గురుదేవులు నిశ్చితం కాని కాలములో హిమాలయ యాత్రకు వెళ్ళుచున్న సమయములో వందనీయ మాతాజీ కూడా మధురను విడిచి శాంతికుంజ్ హరిద్వార్‌లో వుండుటకు నిశ్చయమైనది. ఆ సమయములో పూజ్య గురుదేవులు తమ శిష్యుల కోసము ఏడు రకముల తప్పని సరి నియమాలను ఏర్పరిచినారు. వాటిని యుగ నిర్మాణ (హిందీ) మాస పత్రికలో కూడా ప్రచురించుట జరిగినది. అలాగే కరపత్రములు కూడా ముద్రించి పంచిపెట్టుట జరిగింది. ప్రతి ఒక్క నియమమును అదే రూపములో ఇక్కడ ఇవ్వడము జరిగింది. గౌరవము తగ్గిపోవుట మరియు దారి తప్పుట వంటి వాటి నుండి రక్షించుకొనవలెనంటే గురువుగారు తెల్పిన తప్పనిసరి నియమాలను ప్రజలందరికి చేర్చుట ఒక్కటే మార్గము. 71 వ సంవత్సరము తర్వాత పూజ్యగురుదేవులు వందనీయ మాతాజీ స్థూల దేహము త్యాగము చేసే సమయానికి ముందు ఏ నియమాలైతే వున్నాయోవాటిలో సాధారణంగా ఏ మార్పులు జరిగినవో వాటికి వ్యాఖ్యతో సహా తెలుపబడినవి. నిష్ఠాపరులైన కార్యకర్తలకు వీటిపైన ముఖ్యముగా దృష్టిని నిలుపవలెను. ఈ నియమాలను నిర్లక్ష్యము చేయుట అనునది ఏ క్షేత్రము లోను జరుగకూడదు. జరుగుతున్నప్పుడు చూస్తూ వూరుకో కూడదు. పూజ్య గురుదేవుల ద్వారా తెలుపబడిన నియమాలు ప్రజలకు తెలియక పోవుట వలన మాత్రమే పరిస్థితి అయోమయముగా వుండును. అలాంటి పరిస్థితి రానీయకూడదు.

సంఘటన .... యుగ నిర్మాణ యోజన యొక్క ప్రతి సభ్యుని మరియు ప్రతిఒక్క శాఖ యొక్క సంబంధము సూటిగా శాంతికుంజ్ తో కలిగి వుండవలెను. ఏ ప్రాంతము లోను, ఏ క్షేత్రము లోను వేరే వేరే సంస్థలు స్థాపించకూడదు. పరస్పరము సహకరించుకొనుట అనునది వేరే విషయము. కాని అలాంటి మధ్యలో వున్న సంస్థలు సాధారణముగా వ్యక్తిగత అహంకారమును తృప్తి పరుచుకొనుటకు మరియు కేంద్రముతో పోటీపడుటకు మాత్రమే తయారగును. ఈ ప్రయత్నాలన్నిటిని సంపూర్ణముగా నిరుత్సాహపరుస్తూ వుండవలెను. ఖండిస్తూ వుండవలెను. "శాంతికుంజ్‌ను మేము ఎంత సమర్ధవంతముగా తయారు చేస్తున్నామంటే భవిష్యత్తులో కూడా మేము ఇలాగే చేస్తూ వుంటాము.ఎందుకంటే ఒక్క భారత దేశమునకే కాదు మొత్తము ప్రపంచము తగిన రీతిలో శాంతికుంజ్ ఆధ్వర్యములో నడుపబడును.

అప్పటి నుండి ఇప్పటివరకు మన సంస్థ కు సంబంధించిన కార్యకర్తల సంఖ్య ఎంతో ఎక్కువైనది. వ్యవస్థ మొత్తము క్షేత్రములోని ప్రతి ఒక్క శాఖల, మండలుల , పీఠముల రూపములో స్థాపించబడినవి. ఐనాకూడా ఇవి అన్నియూ ఇప్పటికి కూడా వీటి స్థానములో స్థిరముగా వున్నవి. ఎవరి అధీనములోను లేవు. ప్రతిఒక్కరికి సూటిగా శాంతికుంజ్‌తో సంబంధము పెట్టుకొనుటకు అధికారము, హక్కు కలదు. క్షేత్రసమస్యలకు మరియు అవసరాలకు అనుగుణముగా పరస్పరము సహకరించుకుంటూ కలిసిమెలిసి పనులు చేసే సమూహములు శ్రేయస్సును పొందుటకు యోగ్యత పొందును. అన్ని స్థలములలోను సమర్ధవంతమైన సహకారము అందించే శాఖలను తయారు చేయు ప్రయత్నము చేయవలెను.

గురుదీక్ష.... సమర్ధ వంతమైన గురుదీక్ష ఇచ్చు యోగ్య త కల వ్యక్తులను ఇంకనూ తయారు అవ్వలేదు. అసమర్ధ వ్యక్తులు

గొప్పబాధ్యతలను తన భుజముల మీద ఎత్తు కున్నట్లైతే వారి నడుము విరిగి పోవును. అతన్ని నమ్మి అతని వెంట నడిచే వారు కూడా మునిగిపోయెదరు. ఇందువల్ల భవిష్యత్తులో గాయత్రీ మంత్ర దీక్షను తీసుకునే వారు "లాల్ మషాల్" (ఎర్రకాగడా) అను గుర్తును మాత్రమే గురువుగా స్వీకరించవలెను. గురుదీక్ష అను సంస్కారము యొక్క సంకల్పమును ఎవరైనా ఒక కార్యకర్త చేయవచ్చును. కాని అతను స్వయముగా గురువు కాకూడదు.

పూజ్యగురుదేవులు ఇలా స్పష్టము చేసిరి. ఎలాగంటే సిక్కులలో గ్రంథ సాహెబ్, అలాగే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘములో ధ్వజమునే గురువు రూపములో స్వీకరించుట జరిగింది. అదే విధముగా గాయత్రీ పరివార్-యుగ నిర్మాణ్ అభియాన్ యొక్క ఆధ్వర్యములో 'లాల్ మషాల్ ' (ఎర్రకాగడా) అనే గుర్తును మాత్రమే గురువు రూపములో భావించడము జరుగును. యుగశక్తి రూపములో అవతరించిన ఆదిశక్తి గాయత్రి మంత్రదీక్ష గురురూపమైన ఈ లాల్ మషాల్ మాధ్యమముగా మాత్రమే ఇవ్వడము జరుగుతుంది. ఈ సందర్భములో ఈ సూత్రములు దృష్టిలో పెట్టుకోవలెను. 1, దీక్ష ను గాయత్రి మహావిద్య అని అంటారు. 2, వేదమాత- దేవమాతను విశ్వమాత రూపములో అందరి గురించి సులభతరము చేసిన ఈ యుగపు విశ్వామిత్రుడైన వేదమూర్తి తపోనిష్ట పండిత శ్రీ రామ శర్మ దీనికి ఆచారిగా వుండిరి. శ్రద్ధ కలిగిన వారికి మాత్రమే సూక్ష్మ రూపి మరియు కారణ శరీర ధారి అయిన వీరి సంరక్షణ సంపూర్ణముగా ప్రాప్తించును. మరియు గురుదేవుల ప్రాణశక్తి, తపశ్శక్తి అలాగే పుణ్యములోని అంశమే శ్రద్ధ కలిగిన వారిలో దివ్యచేతనను స్థాపన చేసేటటువంటి చమత్కారీ పరిణామము వుత్పన్నము చేయును. స్థూల రూపములో కర్మకాండ నిర్వహించే వారు- మంత్రము పఠించెడి పరిజనులు ఏ పద్ధతిలో సహకారము చేసినను వారు గౌరవించదగ్గ కార్యకర్తగా భావించబడుదురు.

<u>సమ్మేళనము</u> ...యజ్ఞము- యుగ నిర్మాణ సమ్మేళనము ఎంత విస్తరించి వున్నా కాని దానితో కూడుకొని వున్నటువంటి గాయత్రి యజ్ఞమును సామాన్యముగా 9 కుండముల కంటే ఎక్కువ చేయకూడదు. ఎక్కడైనా ఏదైనా విశేషమైన కారణమున్నచో ఎక్కువ కుండములతో యజ్ఞ నిర్వహణ అనివార్యమైనట్లైనచో పరమ ఆదరణీయ శైలబాల పండ్యా (దీదీ) గారి విశేష అనుమతిని స్వీకరించవలెను. పెద్ద యజ్ఞములకు ఎక్కడైనా పెద్ద లాభములు వున్నవి. అలాగే వాటిలో పెద్ద పెద్ద అవాంతరములు కూడా వున్నవి. అందువల్లనే ఇక్కడ తక్కువలో తక్కువ 9 కుండముల యజ్ఞములు నిర్వహించుటయే వుత్తమము.

యజ్ఞ నిర్వహణల వెనుక పూజ్య గురుదేవుల యొక్క సునిశ్చితమైన వుద్దేశ్యములు వున్నవి. ఎలాగంటే 1.యజ్ఞము యొక్క జ్ఞాన విజ్ఞానములు నష్టపోకుండా రక్షించి జనులకు వుపయోగ పడేలా చేయవలెను. 2. యజ్ఞ నిర్వహణను మాధ్యమముగా చేసుకుని జీవితము యొక్క యజ్ఞ క్రమ శిక్షణను సామాన్య జనులకు అర్థమయ్యేలా తెలిపి సుశిక్షితులను చేయవలెను.3. యజ్ఞముతో పాటు ప్రజలతో సంప్రదింపులు జరిపి జ్ఞాన యజ్ఞ రూపములో గాయత్రీ పరివార్ ఆలోచనలను విస్తరింపచేయవలెను.

సామూహిక యజ్ఞ కార్యక్రమాలలో మాత్రమే గురువుగారి ద్వారా తెలుపబడిన వుద్దేశ్యము పూర్తి అగును. ఇందుకే పూజ్య గురుదేవులు సమాజమునకు యజ్ఞ ప్రేరణలు ఇచ్చుట కోసము దీపయజ్ఞముల సహితముగా జరుగు సమావేశములు ఎప్పటికీ అలాగే జరుగుతూ వుండు పద్ధతిని నిర్దేశించి నారు. దీప యజ్ఞముల ద్వారా ఈ వుద్దేశ్యము ఎక్కువ ప్రభావమును కలిగించును. కుండీ యజ్ఞములకు కేవలము సామూహిక సాధనలకు పూర్ణాహుతి రూపములో సాధకులు తమ వస్తువుల ద్వారా నిర్వహించు ఏర్పాటు చేయడమైనది. ఈ క్రమ శిక్షణను దృష్టిలో పెట్టుకుని నడుచుటలో అవాంఛనీయ సంఘటనలనుండి రక్షించబడుతూ యజ్ఞీయ జీవితము యొక్క లాభమును ప్రతిఒక్కరికి చేర్చవచ్చును **4.** యజ్ఞమును నిర్వహించు ఆచార్యులు కూడా అందరితో సమానులే, యుగ నిర్మాణ యోజన అంతర్గతముగా జరుగు ఏ యజ్ఞముకైనను మేమే సూక్ష్మ రూపముగా సంరక్షణ కలిగించెదము. లేకపోతే ఇందుకు యజ్ఞాచార్యులు, బ్రహ్మ మొదలగువారి అవసరమే వుండదు. ఎవరైనా స్వచ్ఛందముగా ముందుకు వచ్చినట్లైతే వారి ఆ కార్యమును ఎలాంటి సంకోచము లేకుండా చేయవచ్చును. **5**. కలశయాత్ర, విసర్జన మొదలగు యాత్రలలో గాయత్రి మాత, లాల్ మషాల్ అను ఫొటోలను మాత్రమే పెట్టి వాటినే ఎక్కువగా అలంకరించి యాత్రలను జరుపవలెను. వ్యక్తులను కూర్చోపెట్టి వారిని సన్మానిస్తూ యాత్రలను జరుపకూడదు. ఈ నిబంధనతో అనవసరపు ఈర్ష్యాద్వేషాలకు తావే వుండదు. 6. ఆశీర్వాదము, ఏదైనా వరములు కోరుకొనుట, ఇచ్చుట వ్యక్తిగత రూపముగా జరుగకూడదు. భగవంతునికి ,భక్తునికి మధ్య ఎవరూ వుండకూడదు. ఎవరిలో సామర్థ్యము లేదో వారు ఆశీర్వాదము, వరములిచ్చుట చేసినట్లైనచో ఇది ఒక డాంభికముగానే వుండును. మా యొక్క అనుచరులనుండి ఎవరు అలాంటి మిధ్యా ప్రలోభాలకు ప్రజలకు చూపించే ప్రయత్నము చేయకూడదు.

7. **<u>దానాలు-దక్షిణలు</u>**.--వ్యక్తి గత రూపముగా ఎవరు దానాలు-దక్షిణలు తీసుకొనకూడదు. ఎవరికి ఏ అవసరమున్నా వ్యవస్థను అడిగి తీసుకొనవలెను. ఎవరైనా ఇద్దామని తలచినా కాని వ్యక్తి గత రూపములో ఇవ్వకుండా వ్యవస్థ పేరు మీద మాత్రమే ఇవ్వవలెను. ఈ నియమము పాలించినచో భిక్షావృత్తి,దానము తీసుకొనుట, దీనత్వము,బాధలు,మొదలగు ఎన్నో సమస్యలు రాకుండా వుండును.

ప్రజలు శ్రద్ధతో ఏదైతే దానము ఇచ్చారో దానిని మళ్ళీ ప్రజలు అభివృద్ధి కోసమే ఉపయోగించవలెను. వ్యక్తిగత అవసరాలను తీర్చుకొను నిమిత్తము దానము తీసుకొను పరంపరలో లోకసేవికులకు ఇప్పటి రోజుల్లో శ్రద్ధాపూర్వకముగా ఇచ్చునదే దయతో ప్రసాదించు విధానముగా మారిపోయింది. మరియు వారియొక్క మంచి ఆశయాలపై సత్యములపై ప్రశ్నలు తలెత్తు తున్నవి. పైన వివరించిన నియమాలను అనుసరిస్తూ వుంటే లోకసేవికుల యొక్క ప్రామాణికత అలాగే వుండి వారికి నిర్వహణ వ్యవస్థ ద్వారా చేయబడుతుంది. ధనమే ప్రధానముగా భావించెడి యుగములో ధనమునకు సంబంధించిన నియమాలకు ప్రాధాన్యతను ఇస్తూ ఎప్పటికీ పాటిస్తూ వుండవలెను.

సాధన అను యుద్ధము కోసము సమర్థులగు సృజన సైనికులు

భవనములను నిర్మించుట నిరాడంబరముగా జరుగును. వంతెనలు, రహదార్లు,ఆనకట్టల నిర్మాణము నిర్ధారించబడిన నమూనా ప్రకారమే నిర్మించబడును. కాని నవయుగ నిర్మాణములో అనేక కఠినమైన ఇబ్బందులు ఏర్పడును. కార్యక్రమము యొక్క విధానాలే అలా వున్నాయి. ఇందులో ప్రవాహానికి ఎదురీదటము, పోరాడటమే ముఖ్యముగా వుండును. విచారక్రాంతి, నవయుగ నిర్మాణము ప్రజల మనస్సులను మార్చుట అనునది ఎలాంటి సంకల్పమంటే వీటిని పూర్తి చేయుటలో అందరితో అభిప్రాయ భేదములు ఏర్పడవచ్చు. ఎవరికైతే ఇప్పటివరకు తనవారుగా, హితమును కాంక్షించేవారుగా, తనదగ్గర వున్నవారుగా, అలాగే తమచే ప్రభావితులైనవారుగా భావించబడుతున్న వారితో కూడా ఢీ కొనవలసివచ్చును. ఇందులో జరుగు యుద్ధము చూసినట్లైతే పూర్వకాలములో జరిగిన మహాభారత యుద్ధముతో సమానమని చెప్పవచ్చును. ఈ భయంకరమైన యుద్ధమును మనము వీక్షించలేకపోయినప్పటికి ఆ యుద్ధముతో సమానమని చెప్పవచ్చును.

అభిమన్యుడు చక్రవ్యూహాన్ని ఒక్కడే ఎదుర్కొనును. అన్ని దిశలలో కూడా శతృవులు ఆక్రమించిరి. అలాంటి పరిస్థితిలలో అర్జునుని పుత్రుడైన అభిమన్యుడు సమయము యొక్క మహత్వమును గ్రహించి న్యాయమును, నీతిని గెలిపించు కోరికతో తన బలమును, బుద్ధిని ఉపయోగించి యుద్ధమును చేసెను. ఆ యుద్ధములోనే అతని ప్రాణములు కూడా కోల్పోయెను. కాని ఇప్పటికి కూడా అతని వీరత్వాన్ని గురించి ప్రజలుగానము చూస్తూ వుంటారు. అలాగే ఇంతటి గొప్ప పరాక్రమమును, సాహసమును వారుకూడా పొందవలెను. ఎక్కడైతే జరుగరాని పనులు జరుగుచున్నాయో, మూఢాచారాలు, లోభత్వము,స్వార్థపరము, నీచమైన వ్యామోహాలు, ఇరుకైన వ్యామోహాలు ఇరుకైన భావాలు మొదలైన వాటిని చీల్చి క్రొత్త సృష్టికి మార్గమును తయారుచేయవలెను.

సత్యమును వెదుకుట ముందుగా తమనుండే ప్రారంభించవలెను. జన్మ జన్మల నుండి వస్తున్న కుసంస్కారాలను ప్రజలు తమ తమ క్షేత్రములలో వ్యాపింపచేసిన దురాచారాల ద్వారా ఇతరులు కూడా ప్రభావితులై కఠోరమైపోతారు. వారు అలవాటు పడిన పిడి వాదముల నుండి విముక్తి చేయుట, ఆదర్శ వాదులు కూడా ఇతరుల సలహాలపై ఆధారపడి ఎందుకు పనికిరాకుండా పోతారు. ఎక్కువ మంది ప్రజలు ధనమును గడించుట, పొగడ్తలను పొందుట తప్ప మరో మాట ఆలోచించరు. అయితే ‘ మేమే ఒంటరి మార్గము ను నిర్ధారించే విషయమును ఆలోచించి ప్రస్తుత జనసమూహము యెదుట ఎందుకు అపహాస్యము పాలు కావలెను ’ ? అనే ప్రశ్న తలెత్తుతుంది. తెలివైనవారు మామూలు సామాన్య జనులపై పూర్తిగా ఆధిపత్యము కలిగి వుంటారు.

ఆదర్శముల మాటలు చెప్పుట, వినుట తోనే అర్థమైపోతుంది. కథలు చెప్పుట లేక వినుట తోనే అర్థమై పోతుంది. కథలు చెప్పుట లేక వినుట తోనే స్వర్గ ప్రాప్తి లభిస్తుందనేది ఒక మూఢాచారము అని తేలిగ్గా తెలిసిపోవును. కఠోరమైన కార్యము చేయుటతో పాటు సంబంధాన్ని కలుపుటతో పాటు మొత్తము తత్తరపడుట చూడవచ్చును. మళ్ళీ తమ ఒంటరి మార్గ నిశ్చయ ఆధారముపై ఏ ప్రకారముగా తన సొంతము చేసుకొనవలెను. ‘ వంటరిగా పదరా ’ పాట పాడటము లోనే అయితే చాలా వుత్సాహము ప్రకటితమౌతుంది. కాని దానిని చేసి చూపుటలోనే అమ్మమ్మ గుర్తుకువస్తుంది.

ఇక్కడ మొదటి ప్రయత్నములో పోరాటము మా వచ్చింది. దీనితో సరి సమానమైనది రెండవది యుద్ధ క్షేత్రము .... ఈ రెండు ఒకటే కోవకు సంబంధించినవి. ధర్మధారణ, సేవాభావనల కోసము ఏదైనా చేయుటకు తయారైన వ్యక్తి ఈ రోజులలో స్వజనులకు కూడా విరోధి అగును. ఈకోజులలో వాతావరణములో ప్రతిఒక్కరికి సంపదలకు విలాసవంతమైన సౌకర్యములు మాత్రమే అన్నిటికంటే ఎక్కువ అనే భావనతో వున్నారు. వారు ఈ విధముగా కూడా సలహాలనిస్తారు 'పరమార్థము కష్టములతో కూడుకున్న దారి కనుక దానిని విడిచి శాంతిగా ఆనందముగా జీవించుటయే ఉత్తమమని కూడా చెప్తారు.

వారి మాటలు కనుక ఎవరైనా స్వీకరించినచో వారు పరమార్థపు దారిని విడిచి స్వార్థపు వ్యక్తులుగా తయారయ్యెదరు. పరమార్థపు దిశలో పయనించుట వీరికి చాలా కష్టసాధ్యమగును. నిజమైన కారణమేదీ లేకున్నను ఎన్నో విధాలుగా తర్కములు, సాక్ష్యములు చూపించి వారి మిత్రత్వమును కూడా దృష్టిలో పెట్టుకుంటూ వారి మధ్యలో ఛేదించలేనటువంటి గొప్ప గోడను తయారుచేస్తారు. వారు దాని నుండి అంటే స్వార్థపు పంజరము నుండి బయటకు ఒక్క అడుగును కూడా వేయలేరు.

ఈ రెండవ కార్య క్షేత్రము నుండి ఈ స్వార్థపు దారి నుండి బయట పడుటకు మార్గము సంత్ తులసీదాస్‌గారు సాధ్వి మీరా కు ఇచ్చిన సమాధానములో వున్నది. దానిలో ఏమి చెప్పబడినదంటే-

జాకే ప్రియ న రామ వైదేహీ ।

తజియే తాహి కోటీ బైరీ సమ్,యద్యపి పరమ్ సనేహా ॥

పితా తజ్యో ప్రహ్లాద్, విభీషణ్ బంధు, భరత్ మహతారీ ।

బలి గురు తజ్యో, కంత్ బ్రజ్ బనితన్ భయే ముద్ మంగలకారీ ॥

ఈ సూచనలో మీరా తన మరియు సమస్త సమాజము యొక్క మంచిని చూసి తనయొక్క అసమంజసపు దృష్టిని విడిచి ఆమె ఆదర్శ వాదమును క్రొత్త విధానములో ప్రతిష్ఠించుటకు ఇంటినుండి వెళ్ళిపోయింది. మరియు మేఘాలతో సమానమైన అమృత ధారను వర్షించుటకు తన జీవితమును ధారపోసినది.

ఈ మూడవ కార్యక్షేత్రము ఆ సముదాయము తో తయారగును. వాటితో దుష్టపు ఆలోచనలతో , అనుచితముగా చేయు వివిధ పనులతో ఆ దారి నుండి వెనుకకు మళ్ళించుటకు సలహాలను ఇస్తారు. వారు ఇంత మంచి వారెలా అవుతారు. భ్రమలకు దూరమయ్యి చెప్పినటువంటి మంచి ఆలోచనలను సరళముగా స్వీకరించవలెను. పూర్వుల నుండి వస్తున్న ఆచారములు మరియు సాంప్రదాయములు ఎంతగా అలవాటు అయిపోయాయంటే వారి మనస్సులలో తిష్ఠ వేసుకుని కూర్చున్నాయి. సలహా ఎంతటి మహత్వపూర్ణమైనా కాని , త్రాగుబోతులకు అలాంటి మంచి మాటలు ఎలా మ్రింగుడుపడతాయి ? ఆత్మహత్యతో సమానమైన టువంటి ఆ అలవాటును మానుకోమని చెప్పిన యెడల అతనికి ఆమాటలు ఎంతో కఠోరముగా అనిపించును. వారు సలహాలు ఇచ్చేవారి తర్కమునకు సమాధానము చెప్పలేక అప్పుడప్పుడు "ఆ, ఆ మీరు చెప్పేది నిజమే" అని కూడా అంటూ వుంటారు. కాని, ఆ మాటలు పైపైకే. త్రాగడము విడిచిపెట్టుటకు అతని మనస్సు ఒప్పుకోదు. అలాంటి సాహసము కూడా చెయ్యరు. సరిగ్గా ఎలాంటి కఠినమైన సమస్యఎదురవుతుందంటే , ఎప్పుడైతే కాళ్ళ నుండి తల దాకా బురదలో మునిగిపోయి వున్న వారికి తమపరిస్థితిని మార్చుకొనమని చెప్పడమవుతుంది. దుర్బుద్ధి ఎలాంటి పిశాచి అంటే ఎవరినైనా ఒక్కసారి పట్టుకుంటే వారిని సాధారణముగా దాని గుప్పెట్లో నుండి జారిపోనివ్వదు.

ఇంత జరుగుతూ వుంటే యుగ సృజేతల ఎదురుగా దీని బదులుగా ఎలాంటి ఉపాయమూ లేదు. వారు తమ దుష్టపు ఆలోచనలతో ప్రజలను విడిపించి దుష్టపు దారి నుండి వెనుకకు మరల్చుటకు ప్రయత్నము చేయవలెను. ఈ కార్యము ప్రత్యక్షముగా చాలా జంఝూటము తో కూడుకున్నది. తర్కము, నిజము, ప్రమాణము ఉదాహరణగా చూపిస్తూ తమ

మాటలను ఉచితమైన రీతిలో చెప్పవచ్చును. కాని ఆ మొండితనము గురించి ఏమి చేయగలము. సాధారణ వ్యక్తుల మీద విశేషముగా చదువు సంధ్యలు లేని వారి మీద పూర్తిగా ప్రభావము చూపించును. అలాంటి దశలో ఉపదేశములు చేసేవారి సలహాలు కూడా అరణ్యరోదనల వలే వుండిపోవును. చాలా మందికి చాలా మాటలు అర్థము అయ్యేలా చెప్పుచున్ననూ ప్రజలు ఆదర్శాల వైపు వచ్చుటకు త్వరగా తయారు కారు. లాభమునకు, హాని- హానికి, లాభము అని అర్థము చేసుకొనుటకు వారికి జ్ఞానము ఎక్కువయ్యెను.

సృజన శిల్పికి చేయవలసిన పని ఎదురుగా వున్నది. కాని అన్నిటికంటే పెద్ద కార్యక్రమము ఒకటుంది. ప్రవాహమును బంధించటము-వ్యాప్తి